


visit us @ http://epaper.suryaa.com

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

బుధవారం | 4 సెప్టెంబర్ 2024 | హైదరాబాద్




సంపుటి 17 | సంచిక 275

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

ఆనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, భాద్రపద మాసం శుద్ధ పాడ్యమి ఉ.7.52, ఉత్తరా రా.9.15, వర్జ్యం ఉ.10.43 నుంచి 12.29 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.39 నుంచి 12.31 వరకు,

## వర్షాలతో నష్టపోయిన ప్రజలకు

# అండగా ఉంటాం

### జాతీయ విపత్తుగా ప్రకటించాలని ప్రధాని లేఖ రాసిన రేవంత్ రెడ్డి

● భారీ వర్షాలతో జిల్లాలో 4 గురు ప్రాణాలు కోల్పోయారు ● చనిపోయిన కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున పరిహారం ● జిల్లాలో 30 వేల ఎకరాల్లో పంట నష్టం ● నష్టం వాటిల్లిన ప్రతి ఎకరానికి 10 వేల సాయం ● 680 మందికి పునరావాసం కల్పించాం ● ప్రజలకు అండగా నిలిచిన ఎస్సై నగేష్‌కి సీఎం అభినందనలు ● నష్టాన్ని పరిశీలించడానికి ప్రధాన మంత్రి రావాలి



2 లో

భారీ వర్షాలతో నష్ట పోయిన ప్రజలను ఆదుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించేం దుకు ముఖ్యమంత్రి మంగళవారం ఉదయం మహబూబా బాద్ జిల్లాలో పర్యటించారు. అనంతరం మహ బూబా బాద్ జిల్లాలోని మరిపెడ మండలంలోని పురు షోత్తమయా గూడెం వద్ద ఆకెరు కాలువ పొంగి వరద ప్రహవాహనికి 365 హైవే రహదారి తెగిపోవడంతో దానిని పరిశీలించారు. ఆకెరు వరదతో మునిగి తీవ్రంగా నష్టపోయిన సీతారాం తండాను పరిశీలించారు.



## వరద బాధితులకు ఉద్యోగ సంఘాల 100 కోట్ల విరాళం

● బాధితులను ఆదుకోవడం కోసం ముందుకొచ్చిన ఉద్యోగ సంఘాలు ● ఒకరోజు వేతనాన్ని ప్రభుత్వానికి ఇవ్వాలని నిర్ణయం ● విరాళం ప్రకటించిన ఉద్యోగ సంఘాల నేత లచ్చిరెడ్డి

2 లో

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

● 9 మంది మావోయిస్టులు మృతి ● మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ● ఎదురుకాల్పుల ఘటనల్లో 154 మంది మావోయిస్టులు



6 లో

లాభాల్లో స్టాక్

## మార్కెట్‌లు



5 లో

● ఫ్లాట్‌గా ముగిసిన భారత స్టాక్ మార్కెట్ సూచీలు ● అప్రమత్తత పాటించిన ఇన్వెస్టర్లు ● అతి తక్కువగా 4.40 పాయింట్ల లాభంతో ముగిసిన సెన్సెక్స్

నేను తప్పు చేయను

## ఎవరికీ భయపడను



6 లో

● ముడా స్కాంలో తప్పుడు వదంతులు సృష్టిస్తున్నారు ● ప్రతిపక్షాలపై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ఆగ్రహం ● ట్రయల్ కోర్టు విచారణపై సెప్టెంబర్ 9 వరకు హైకోర్టు స్టే ● సీఎం భార్య పేరిట ఉన్న భూముల సేకరణపై ఆరోపణలు

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

ప్రతి ఎకరానికి 10 వేలు

## నష్టపరిహారం

● ప్రకృతి విలయతాండవం భారీవర్షాలవల్ల జరిగిన నష్టాన్ని, ప్రజల కష్టాలను ● చూడటానికే క్షేత్ర స్థాయి పర్యటన ● పంట నష్టం జరిగిన ప్రతి రైతన్నకి, ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్న ప్రతి ఒక్కరికి 10 వేలు ● రాష్ట్ర నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



2 లో

ప్రజల కష్టాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్ట పరిహారం చెల్లించేందుకు పర్యటన చేస్తునట్లు రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరా లశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం హుజూర్ నగర్ పట్ట ణంలోని 1 వ వార్డు లో పర్యటించి ఇండ్లలోకి నీరు పోయి నష్టం వాటింలిన ప్రతి ఒక్కరికి 10 వేలు ప్రభుత్వం ఇస్తుందని, దద్దనాల చెరువు వరద వల్ల ధ్వంసం అయినా డ్రైనేజిని పరిశీలించి త్వరగా మరమ్మత్తులు చేపించాలని అధికారులకు సూచించారు.

వరద బాధితులకు

## కేంద్ర సాయం



2 లో

● వరదల్లో చనిపోయిన వారికి కేంద్ర ప్రభుత్వం రూ. 3 లక్షల సహాయం ● ఎస్డీఆర్ఎఫ్ నిధులతో బాధితులను ఆదుకోవాలి ● అంటు వ్యాధులు సోకకుండా మెడిసిన్ ఇవ్వాలని ● కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు

బ్రూనైలో ప్రధాని

## మోడీ పర్యటన

● మోడీకి ఘన స్వాగతం పలికిన క్రౌన్ ప్రిన్స్ ● హిస్ రాయల్ హైనెస్ ప్రిన్స్ హాజీ అల్-ముహతాదీ బిల్లాహ్ ● బ్రూనై సుల్తాన్ హాజీతో పాటు రాజకుటుంబీకులతో మోడీ భేటీ ● 2 రోజుల పర్యటనలో దౌత్య సంబంధాల బలోపేతంపై మోడీ ఫోకస్



6 లో

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మంగళవారం బ్రూనై దేశానికి చేరుకున్నారు. మోడీకి ఆ దేశ క్రౌన్ ప్రిన్స్, హిస్ రాయల్ హైనెస్ ప్రిన్స్ హాజీ అల్-ముహతాదీ బిల్లాహ్ ఘన స్వాగ్తం ప్లికారు. ఇక, తన పర్యటనలో, సుల్తాన్ హాజీ హసనల్ బోల్కియాతో పాటు బ్రూనై రాజ కుటుంబ సభ్యులతో ప్రధాని చర్చించనున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఇరు దేశాల మధ్య ఉన్న 40 ఏళ్ల దౌత్య సంబంధాల్ని ఈ టూర్‌లో బ్లోపేతం చేసుకోనున్నారు.

## అంతా ఇంతే!




తెలుగు రాష్ట్రాల్లో పర్యటించాలని వరద బాధితులు కోరుతున్నారు

హర్యానాలో

## పొత్తుపై సందిగ్ధత

● హర్యానా అసెంబ్లీలో మొత్తం 90 సీట్లు ● 20 సీట్లు అడుగున్న ఆప్ ● ఆప్ మంత్రి సంజయ్ సింగ్ షాకింగ్ కామెంట్స్ ● తుది నిర్ణయం బాధ్యత కేజ్రీవాల్ పైనే

హర్యానా రాష్ట్రంలో త్వరలోనే అసెంబ్లీ ఎనికలు జరగనున్న నేపథ్యంలో.. కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో వివిధ పార్టీలు తమ అభ్యర్థులను సైతం ప్రకటించేస్తున్నారు. కానీ ఇండియా కూటమిలో మాత్రం సందిగ్ధత నెలకొంది.




6 లో

ఇళ్లు కోల్పోయిన వారికి

## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలి

● వరద ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బృందాలు పర్యటిస్తాయన్న ఈటల ● మృతుల కుటుంబాలకు రూ.50 లక్షల సాయం చేయాలని డిమాండ్ ● సహాయక కార్యక్రమాల్లో బీజేపీ శ్రేణులు పాల్గొనాలని పిలుపు



2 లో

## వావిలాలలో ఘోర రోడ్డు ప్రమాదం

● ముగ్గురు దుర్మరణం ● నలుగురికి తీవ్ర గాయాలు ● లారీ డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రధాన కారణం ● బస్సు ఎక్కిన 20 నిమిషాల్లోనే దుర్ఘటన



2 లో

ఉక్రెయిన్‌పై విరుచుకుపడ్డ

## రష్యా



6 లో

● వందలాది క్షిపణులతో భీకర దాడి ● 41 మంది మృతి, 200 మందికిపైగా గాయాలు ● శిథిలాల కింద చిక్కుకున్న మరింత మంది ● పోల్టావాలోని ఓ విద్యా కేంద్రంపై రెండు బాలిస్టిక్ క్షిపణులు



# అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలకు కృషి చేస్తా

● మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇచ్చే విధంగా కృాషి చేస్తానని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస రెడ్డి అన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యపై ఇప్పటికే పలు మార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృాష్టికి తీసుకువెళ్ళడం జరిగిందని, త్వరలో కొత్త పాలసీ రూపకల్పన ద్వారా అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని చెప్పారు. గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టు మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ తో పాటు పలువురు ప్రతినిధులు మంగళవారం మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డిని కలిసి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య, తమ సొసైటీ విషయాలపై చర్చించారు. గ్రేటర్ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. తమ సొసైటీ 2008 లో ఏర్పడిందని, అప్పటి నుంచి మూడు దఫాలుగా జర్నలిస్టుల నుంచి సభ్యత్వం తీసుకోవడం జరిగిందని, ప్రస్తుతం సొసైటీలో 1300 మంది సభ్యులున్నారని అధ్యక్షుడు మామిడి సోమయ్య వివరించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వివిధ పత్రికలు,ఛానెళ్ళలో పని చేస్తున్న సీనియర్ జర్నలిస్టులు చాలా ఏళ్లుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ఇదిలా ఉండగా మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్న ఆలోచన ప్రభుత్వానికి ఉందని, అయతే ఏ విధంగా ఇవ్వాలన్న విషయంలో కసరత్తు చేయాల్సి ఉన్నందున దీనికి కొంత సమయం పడుతుందని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ ఉన్న 1300 మంది జర్నలిస్టుల అర్హత, సీనియారిటీ ప్రకారం లిస్టు సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు యర్రమిల్లి రామారావు, కరుణాకర్, అంజిరెడ్డి, నాగవాణి, టి. శాంతిలు పాల్గొన్నారు.

## వర్షాలతో నష్టపోయిన ప్రజలకు

# అండగా ఉంటాం

● భారీ వర్షాలతో జిల్లా లో 4 గురు ప్రాణాలు కోల్పోయారు ● చనిపోయిన కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున పరిహారం ● జిల్లాలో 30వేల ఎకరాల్లో పంట నష్టం ● నష్టం వాటిల్లిన ప్రతి ఎకరానికి 10 వేల సాయం ● 680 మందికి పునరావాసం కల్పించాం ● ప్రజలకు అండగా నిలిచిన ఎస్సై నగేష్‌కి సీఎం అభినందనలు ● జాతీయ విపత్తుగా ప్రకటించాలని ప్రధాని లేఖ ● నష్టాన్ని పరిశీలించడానికి ప్రధాన మంత్రి రావాలి





మహబూబాబాద్ సూర్య ప్రతినిధి: భారీ వర్షాలతో నష్టపోయిన ప్రజలను ఆదుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించేందుకు ముఖ్యమంత్రి మంగళవారం ఉదయం మహబూబాబాద్ జిల్లాలో పర్యటించారు. అనంతరం మహ బూబాబాద్ జిల్లాలోని మరిపెడ మండలంలోని వురు షోత్తమయా గూడెం వద్ద ఆకెరు కాలువ పొంగి వరద ప్రహవాహనికి 365 హైవే రహదారి తెగిపోవడంతో దానిని పరిశీలించారు. ఆకెరు వరదతో మునిగి తీవ్రంగా నష్టపోయిన సీతారాం తండాను పరిశీలించారు. దెబ్బతిన్న ఇళ్లలోకి వెళ్లి పరిశీలించారు. బాధితులతో మాట్లాడి వారిని ఓదార్చారు. అనంతరం మహబూబాబాద్ కలెక్టరేట్లో వరద నష్టాలపై సమీక్ష సమావేశం సమీక్షించారు. ఎడతెరిపి లేని వర్షాలు వరద బీభత్సం తీవ్ర నష్టం మిగిల్చిందని ప్రధాని నరేంద్ర మోదీ ఈ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించి తక్షణ సహాయము అందించాలని విజ్ఞప్తి చేశారు.

జరిగిన నష్టాన్ని పరిశీలించడానికి తెలంగాణా రాష్ట్రానికి రావాలని ప్రధానమంత్రి ని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. 28 సెంటి మీటర్ల వర్షం కురిసినప్పటికి అప్రమత్తంగా వ్యవహరించారన్నారు. అయినా ప్రాణ నష్టం జరగడం బాధాకరమన్నారు. 680 మందికి వునరావాసం కల్పించి నట్లు తెలిపారు. జల ప్రలయంలో మృాఎతి చెందిన ప్రతి ఒక్కరికీ 5 లక్షల రూపాయల పరిహారం అంది స్తామన్నారు. మరిపెడ మండలంలోని వురుషోత్తమాయ గూడెం ఆకేరు వాగులో మృాతి చెందిన తండ్రి కూతురు కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు. వరద ప్రవాహంలో సర్వం కోల్పోయిన మూడు తండాలకు చెందిన ప్రజలకు సురక్షిత ప్రాంతంలో ఒకే చోట కాలనీ రూపంలో ఇల్లు నిర్మించి ఇస్తామని, ఆదర్శ కాలనిగా తీర్చిదిద్దలన్నారు. వరదల్లో మృాఎతి చెందిన పశువులకు రూ 50 వేలు,మేకలు, గొర్రెలకు నష్టపరిహారం అందిస్తా మన్నారు. వరద ప్రవాహంలో 30వేల ఎకరాలలో పంటల నష్టం జరిగిందని ప్రతి ఎకరాకు పదివేల రూపాయల పంట పరిహారం అందిస్తామన్నారు. ధ్వంసమైన రహదారులు ఇల్లు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా సహాయాన్ని అందిస్తామని తెలిపారు. హైదరాబాద్ లో హైడ్రా తరహా ప్రక్రియను మహబూబాబాద్‌లో కూడా అమలు చేస్తామన్నారు. నష్టం జరిగిన ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం ఇతర ప్రాంతాల నుండి అధికారులను రప్పించుకోవలన్నారు. వరదలకు ముంవు గురైన ప్రజలకు అండగా నిలిచిన ఎస్సై నగేష్ కి అభినందనలు తెలిపారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ,కూలిపోయిన విద్యుత్ లైన్లను తక్షణమే వునరుద్ధరణ పనులు చేపట్టాలన్నారు. వరద ప్రమాద ప్రాంతాలు, ప్రమాదానికి కారణాలు,వాటిని ఎదుర్కొన్న తీరుపై బ్లూబుక్ ను తయారు చేసుకోని వాటిని కలెక్టరేట్ లో ఉంచాలన్నారు. ప్రభుత్వ భూములు కుంటలు చెరువులను యధేచ్ఛగా కబ్జా చేసిన భూ కబ్జా దారులపై చర్యలు తీసుకుంటామన్నారు. చెరువుల ఆక్ర మణపై రాష్ట్ర వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టనున్నట్లు తెలిపారు. చెరువుల ఆక్రమణ ఎంతటి వారున్న వదలం మన్నారు. చెరువులు,నాలాలఅక్రమ నిర్మాణల జాబితా సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. సీఎం ముఖ్య సలహాదారు వెం నరేందర్ రెడ్డి,మంతలు దనసిరి అనసూయ సితక్క,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఎంపీ బలరాం నాయక్,ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా.రాంచంద్రు నాయక్,ఎమ్మెల్యే మురళి నాయక్,కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకేన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి,జిల్లా అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వరద బాధితులకు కేంద్ర సాయం

● కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: వరదల్లో చనిపోయిన వారికి కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 3లక్షలు వస్తాయని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన రూ. 5లక్షల్లో కేంద్రం ఇచ్చే రూ. 3లక్షలు కలువుకొని ఇస్తారా? లేదా? రాష్ట్ర ప్రభుత్వమే రూ. 5లక్షలు ఇస్తోందా? అనే విషయంపై క్లారిటీ లేదని కిషన్ రెడ్డి అన్నారు. ఈరోజు (మంగళవారం) బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి.. వారం రోజుల కంటే ఎక్కువ రోజులు ఉంటే రూ. 16వేలు, వారం లోవుల ఆస్పత్రిలో ఉంటే రూ. 4 వేలను ఆస్పత్రి ఖర్చులకు కేంద్రం ఇస్తుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఎస్డీఆర్ఎఫ్ నిధులతో బాధితులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. యుటిలైజేషన్ నిధులపై బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇప్పటివరకు ఎలాంటి రిపోర్ట్ విడుదల చేయలేదని చెప్పారు. ఎస్డీఆర్ఎఫ్ కింద రాష్ట్ర ప్రభుత్వం వద్ద రూ. 1300 కోట్లకు పైగా నిధులు ఉన్నాయని తెలిపారు. మరో రూ. 200 కోట్లు యూసీ నిధులున్నాయని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయి నివేదిక సమర్పిస్తే కేంద్ర ప్రభుత్వం దానికి తగిన నిధులు విడుదల చేసేందుకు సిద్ధంగా ఉందని కిష్రనెడ్డి తేల్చిచెప్పారు. అంటు వ్యాధులు సోకకుండా మెడిసిన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 17ఉత్సవాలపై రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసిందని విమర్శలు చేశారు. దీంతో కేంద్ర ప్రభుత్వమే నిర్వహించాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. 1948లో నిజాం లొంగిపోయిన రోజు... గణేష్ నిమజ్జనం ఒకేరోజు జరిగిందని చెప్పారు. మళ్లీ 75ఏళ్ల తర్వాత ఇది రిపేట్ అవ్వడం సంతోషమని కిష్రనెడ్డి వెల్లడించారు.

## ఇళ్లు కోల్పోయిన వారికి

# డబుల్ బడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలి

● వరద ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బృందాలు పర్యటిస్తాయన్న ఈటల
● మృతుల కుటుంబాలకు రూ.50 లక్షల సాయం చేయాలని డిమాండ్
● సహాయక కార్యక్రమాల్లో బీజేపీ శ్రేణులు పాల్గొనాలని పిలుపు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో త్వరలోనే కేంద్ర బృాఎందాలు పర్యటిస్తాయని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. వరదల కారణంగా చనిపోయిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 50 లక్షల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. వరద నష్టంపై కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం సరైన నివేదికలు పంపించాలని చెప్పారు. కోతకు గురైన చెరువులకు వెంటనే మరమ్మతులు చేయాలని ఈటల సూచించారు. వరదల కారణంగా కొట్టుకుపోయిన పంటలకే కాకుండా, నీటిలో నానిన పంటకు కూడా నష్టపరిహారం ఇవ్వాలన్నారు. పంట కోల్పోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని కోరారు. ఇళ్లను కోల్పోయిన వారికి డబుల్ బెడ్రూమ్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నష్టం తీరును అంచనా వేసిన తర్వాత కేంద్రం ఆదుకుంటుందని చెప్పారు. వరద బాధితులకు బీజేపీ అండగా ఉంటుందని... సహాయక కార్యక్రమాల్లో బీజేపీ శ్రేణులు పాల్గొనాలని పిలువునిచ్చారు.

## వరద బాధితులకు ఉద్యోగ సంఘాల

# 100 కోట్ల విరాళం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: వరద బాధితులకు విరాళంగా 100 కోట్లు ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు ఉదారత చాటుకున్నారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మరీ ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు ప్రజలు అతలాకుతలమైన సంగతి తెలిసిందే. తినడానికి తిండి లేక.. తాగడానికి నీళ్లు లేక పలు ప్రాంతాల ప్రజలు వరదలో చిక్కుకుని ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇది చూసి చలించిపోయిన ఉద్యోగులు పెద్ద మనసు చాటుకున్నారు. వరద బాధితుల కోసం ఒకరోజు వేతనం ని ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా ఇస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ మంగళవారం ఉదయం కీలక ప్రకటన చేసింది. జేఏసీ ప్రకటించిన మొత్తం విరాళం రూ. 100 కోట్లు ఉంటుంది.!కాగా విరాళం ప్రకటించిన వారిలో ఉద్యోగులు, గెజిటెడ్ ఆఫీసర్లు, ఉపాధ్యాయులు, కార్మికులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, పెన్షనర్లు ఉన్నారు. వీరంతా ఒకరోజు తమ జీతంను సెప్టెంబర్ నెల జీతం నుంచి ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ మేరకు జేఏసీ చైర్మన్ వి. లచ్చిరెడ్డి ఓ ప్రకటన రిలీజ్ చేశారు. తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాలతో ఆస్తి, ప్రాణ నష్టం జరిగిందని ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ తెలిపింది.



కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అతిపెద్ద విపత్తుగా తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ భావించిందని లచ్చిరెడ్డి మీడియాకు వెల్లడించారు. ఉద్యోగుల ఉదారతకు సామాన్య ప్రజలు, వరద బాధితులు, పలు రంగాల ప్రముఖులు హ్యాట్సాఫ్ చెబుతున్నారు. ఇదిలా ఉంటే.. వరద బాధితులకు తక్షణ సాయం కింద రూ. 10వేలు ఇవ్వాల్సిందిగా అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఖమ్మం వరద ప్రభావిత ప్రాంతాల్లో రెండో రోజు పర్యటిస్తున్న ముఖ్యమంత్రి చిట్ చాట్లో భాగంగా ఈ ప్రకటన చేశారు. ఇదిలా ఉంటే తెలుగు రాష్ట్రాల్లో కురిసిన వర్షాలకు ఎంతో మంది సామాన్య ప్రజలు నిరాశ్రయులయ్యారు. ప్రభుత్వం తమ తమవంతుగా సాయం చేస్తున్నప్పటికీ సాధ్యం కాని పరిస్థితి. ఈ క్రమంలో సినీ, రాజకీయ.. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు విరాళాలు ప్రకటిస్తూ మేము సైతం అంటూ ముందుకొస్తున్నారు. ఇప్పటికే వైజయంతి మూవీస్ అధినేత అశ్వనీదత్ 25 లక్షల రూపాయిలకు ఏపీకి విరాళంగా ప్రకటించారు. ఆ తర్వాత టాలీవుడ్ యంగ్ హీరో జూనియర్ ఎన్టీఆర్.. తెలుగు రాష్ట్రాలకు కోటి రూపాయిలు విరాళం ఇచ్చారు. ఈ విషయాన్ని ట్విట్టర్ వేదికగా ప్రకటించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల జరుగుతున్న వరద భీభత్సం నన్ను ఎంతగానో కలచివేసింది. అతి త్వరగా ఈ విపత్తు నుంచి తెలుగు ప్రజలు కోలుకోవాలని నేను ఆ దేవుడిని ప్రార్థిస్తున్నాను. వరద విపత్తు నుంచి ఉపశమనం కోసం రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు తీసుకొనే చర్యలకు సహాయపడాలని నా వంతుగా.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాల ముఖ్యమంత్రి సహాయ నిధికి చెరొక 50 లక్షల రూపాయిలు విరాళంగా ఇస్తున్నాను అని ట్విట్టర్లో ఎన్టీఆర్ ప్రకటించారు. మరోవైపు.. వరద భాదితుల సహాయార్ధం ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్కు విశ్వక్ సేన్ రూ. 5 లక్షల విరాళంగా ప్రకటించారు.

# బాధ్యత గల ప్రతిపక్ష నాయకుడు ఎక్కడ?




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: భారీ వర్షాలతో తెలంగాణ అతలాకుతలమయ్యిందని ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. బాధ్యత గల ప్రతిపక్ష నాయకుడు ఎక్కడ వున్నారని ప్రశ్నించారు. ప్రజలకు భరోసా ఇస్తూ సర్కార్కు సలహాలు సూచనలు ఇవ్వాల్సి ఉండే అని.. కానీ కేసీఆర్ ఫామ్ హౌస్కే పరిమితం అయ్యారని మండిపడ్డారు. ప్రతిపక్ష పాత్ర పోషించకుంటే ఎలా ? అంటూ నిలదీశారు. రాజకీయాలను పక్కన పెట్టి సాయం చెయ్యాల్సిన సోయి లేదా అంటూ మండిపడ్డారు. కేసీఆర్ ఏ ఫామ్ హౌస్లో పడుకున్నారో ప్రజలు తెలుసుకునే పనిలో ఉన్నారన్నారు. మొన్నటి వరకు కవిత బెయిల్ కోసం కష్టపడ్డారు తండ్రి ఫామ్ హౌస్లో ఉంటే కేటీఆర్ ఇగ్లాండ్లో రిలాక్స్ అవుతున్నడు. ఇంగ్లాండ్లో విహార యాత్రలో ఉండి సోషల్ మీడియాలో ట్వీట్ చేస్తున్నారు. కేటీఆర్ సోషల్ రెస్పాన్సుబులిటీ మరిచి సోషల్ ట్వీట్లు పెడుతున్నారు అంటూ మండిపడ్డారు. సీఎం రేవంత్ వరద బాధితులను ఆదుకోడానికి రోడ్డు మార్గంలో వెళ్లి పర్యటిస్తున్నారని అన్నారు. నాలుగు రోజులుగా సీఎం, మంత్రులు వరద ప్రాంతాల్లో పర్యటిస్తున్నారన్నారు. కేటీఆర్కు హెలికాప్టర్ల సోకులు తప్పా మరేం లేదని విమర్శించారు. పసలేని ట్వీట్లు పెడ్తూ కేటీఆర్ విమర్శలు చేస్తున్నారన్నారు. ఎన్నికల ముందు వరద సాయం చేస్తానని చెప్పి అన్ని ఎగొట్టారన్నారు. ప్రధాన మంత్రి ఫసల్ భీమా కట్టకుండా రైతులను మోసం చేసిన మొనగాడు కేసీఆర్ అంటూ విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో రాజ్ భవన్ ముందున్న ఎంఎస్ మక్తా నీటమునిగిన కేసీఆర్ గడపదాటి బయటికి రాలేదన్నారు. కేంద్రంతో కూడా సీఎం రేవంత్ మాట్లాడి ఆర్థిక సాయం కోరారని తెలిపారు. కొన్ని పేపర్లో అడ్డగోలుగా వార్తలు రాస్తున్నారని వాస్తవాలకు దూరంగా వార్తలు వస్తున్నాయన్నారు. ఏపీలో జగన్కు 11 సీట్లు మాత్రమే వచ్చాయని అయినా జగన్ ప్రజల్లో ఉన్నారన్నారు. ఇక్కడ కేసీఆర్కు 39 సీట్లు వచ్చినా కేసీఆర్ ఫామ్ హౌస్కే పరిమితమై ఉన్నారన్నారు. ఇంత విపత్తు వచ్చినా కేసీఆర్, కేటీఆర్ ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. సంపాదించుకున్న సొమ్మును దాచుకునే పనిలో బీఆర్ఎస్ నేతలున్నారన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరు పనిచేయాలని తెలిపారు. సర్కార్కు సపోర్ట్ చేయాలన్నారు. సిటీ ఆఫ్ లేక్స్ అంటేనే హైదరాబాద్. మోకీలలో విల్లాలు నీట మునిగినయ్. హైడ్రా న్యాయంగా పనిచేస్తుంది. హైడ్రాకు మేము పూర్తి సపోర్ట్ చేస్తున్నాం అని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టంచేశారు.

## నష్టపోయిన ప్రతి ఎకరానికి 10 వేల రూపాయలు

# ప్రభుత్వం నుండి సహాయం

● ప్రకృతి విలయతాండవం భారీవర్షాలవల్ల జరిగిన నష్టాన్ని, ప్రజల కష్టాలను ● చూడటానికే క్షేత్ర స్థాయి పర్యటన
● పంట నష్టం జరిగిన ప్రతి రైతన్నకి, ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్న ప్రతి ఒక్కరికి 10 వేలు
● హుజూర్ నగర్ ట్యాంక్ బండ్‌ని తప్పడు ప్రణాళికతో నిర్మించి వరదలకు ● కారణమైన అధికారి ఎఈ శ్రీనివాస్ సస్పెండ్ ● వరద ఉధృతికి దెబ్బతిన్న ఇండ్లను, బూరుగడ్డ చెరువుని పరిశీలించి ప్రజలకు భరోసా
● రాష్ట్ర నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి



హుజూర్ నగర్, మేజర్ న్యూస్: ప్రజల కష్టాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్ట పరిహారం చెల్లించేందుకు పర్యటన చేస్తున్నట్టు రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం హుజూర్ నగర్ పట్టణంలోని 1 వ వార్డు లో పర్యటించి ఇండ్లలోకి నీరు పోయి నష్టం వాటిలిన ప్రతి ఒక్కరికి 10 వేలు ప్రభుత్వం ఇస్తుందని, దద్దనాల చెరువు వరద వల్ల ధ్వంసం అయినా డ్రైనేజిని పరిశీలించి త్వరగా మరమ్మత్తులు చేపించాలని అధికారులకు సూచించారు. శివాలయం బజారు 7వ వార్డులో ఉన్న ట్యాంక్ బండ్ కొరకు కట్టిన డ్రైనేజ్ ప్లానింగ్ సరిగ్గా లేకపోవటం వల్లనే వరద నీరు ఇండ్లలోకి వచ్చాయని నేను గతంలో ఎంపిగా ఉన్నవుడే ప్లానింగ్ సరిగ్గా లేదని మార్చాలని సూచించిన మార్చకుండా అలాగే నిర్మించటంతో నేడు ప్రజలకు తీవ్ర నష్టం జరిగిందని దీనికి కారణమైన హుజూర్ నగర్ ఏఈ శ్రీనివాస్ ని సస్పెండ్ చేయాలని,అలాగే చెరువు కట్టకు సాధ్యమైనంత త్వరగా మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఇరిగేషన్ సిఈ రమేష్ బాబును ఆదేశించారు. అలాగే వరద వల్ల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో తడిచిన ఎరువుల బస్తాలను పరిశీలించారు. అనంతరం మట్టంపల్లి రోడ్డు జంక్షన్ లో దెబ్బతిన్న రోడ్లను పరిశీలించి ఆక్రమణలను తొలగించాలని ఆర్ డిఓను ఆదేశించారు. అలాగే రోడ్లను నూతనంగా నిర్మించాలని పబ్లిక్ హెల్త్ మున్సిపల్ ఇంజనీర్ కి సూచించారు. అంతకుముందు బూరుగడ్డ నుండి గోపాలపురం రోడ్డులో బూరుగడ్డ చెరువు కట్టతెగిన ప్రదేశాన్ని పరిశీలించి త్వరగా మరమ్మతులు చేపట్టాలని అధికారులకు సూచించారు. అలాగే నష్టపోయిన ప్రతి ఎకరానికి 10 వేల రూపాయలు ప్రభుత్వం నుండి సహాయం అందిస్తానని రైతులకి మంత్రి భరోసాని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాసులు,తహసీల్దార్ నాగేందర్,మున్సిపల్ కమిషనర్ యాకుబ్ పాష,మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, ఇరిగేషన్ అధికారులు, మున్సిపల్ అధికారులు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్లు ప్రకటించాలి

## బీసీ సంఘం నేతలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రభుత్వం తక్షణమే సమగ్ర కుల జనగన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కొరకు జగత్ గిరిగుట్ట బస్టాప్ ఇందిరాగాంధీ విగ్రహం వద్ద పర్వత సతీష్ కుమార్ పటేల్ ఆద్వర్యంలో రాస్తారోకో చేపట్టారు సమగ్ర కుల జనగన జరిపి బీసీ లకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తాం అని గత ఎన్నికల్లో ఓట్లు వెయించుకొని అధికారం లో వచ్చిన కాంగ్రెస్ పార్టీకి అధికారం లో కి వచ్చి బీసీ లకు అన్యాయం చేస్తువస్తుంది అని తెలిపారు. బీసీ లు ఓటు వెసినందుకు కార్యక్రమంలో అనీల్ ముదిరాజ్, రాంబాబు కావు, కుమార్ యాదవ్, చారి సాయిబాబు వంజరి, భిక్షపతి ముదిరాజ్, నారాయణ నాయి, బొమ్మ శ్రీనివాస్, బాల్ రాజు వెంకటేష్ నెత తదితరులు పాల్గొన్నారు. బీసీ లకు 42శాతం రిజర్వేషన్ కొరకు గత పది రోజులుగా గాంధీ హాస్పిటల్ లో ఆమరణ దీక్ష చేస్తున్న బత్తుల సిద్దేశ్వర్ కి సంఘీభావం తెలిపేందుకు వెళ్లిన బీసీ రాష్ట్ర నాయకులు పర్వత సతీష్ కుమార్ పటేల్, వుట్టం పురుషోత్తం రావు పటేల్ రాజారాం యాదవ్,అవుల రామారావు, జాజుల శ్రీనివాస్ గౌడ్, యంపీ పిపి మల్లన్న,నరహరి రాంనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# వావిలాలలలో ఘోర రోడ్డు ప్రమాదం

● ముగ్గురు దుర్మరణం
● నలుగురికి తీవ్ర గాయాలు
● లారీ డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రధాన కారణం
● బస్సు ఎక్కిన 20 నిమిషాల్లోనే దుర్ఘటన





పాలకుర్తి సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్: మండలంలోని వావిలాల శివారు రైస్ మిల్లు మూలమలువు వద్ద మంగళవారం ఉదయం 8 -20 నిమిషాలకు జరిగిన అత్యంత ఘోర ప్రమాదం మండల ప్రజల్ని ఉలిక్కిపాటుకు గురిచేసింది. పాలకుర్తి నుండి ఎనిమిదిని గంటలకు బయలుదేరిన తొర్రూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వావిలాల శివారు రైస్ మిల్లు వద్ద ఉన్న మూలమలువు తిరుగుతుండగా ఎదురుగా వస్తున్న లారీ బస్సును ఢీకొట్టడంతో అక్కడికక్కడే ఇద్దరు ప్రాణాలు కోల్పోగా మరో వృాఎద్ధ మహిళ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృాఎతి చెందినట్లు స్థానికులు,పోలీసులు తెలిపారు. మంగళవారం ఉదయమే ఈ ఘటన జరగడంతో మండలంలో అనేక గ్రామాలు ఉలికిపాటుకు గురి అయ్యారు. ఉద్యోగాలకు పోయే వాళ్ళు కొందరైతే, అవసరాల కోసం వెళ్లే వాళ్ళు ఎంతోమంది. నలుగురు క్షతగాత్రులు తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారు. ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటలకు పాలకుర్తి నుండి తొర్రూర్ కు తొర్రూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు పాలకుర్తి నుండి బయలుదేరి సుమారు 20 నిమిషాలు కాకముందే ప్రమాదానికి గురైన వార్తలు తెలియడంతో స్థానికులు, బాధిత కుటుంబ సభ్యులు రోదనలు మిన్నంటాయి. ఈ దుర్ఘటనలో పాలకుర్తి కి చెందిన ఎండి నసీమ (50) సంవత్సరాలు అక్కడికక్కడే మృాఎతి చెందగా, తొర్రూరు మండలం వెలికట్ట శివారు టిక్యా తండాకు చెందిన హేమాని (55) సంవత్సరాలు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. బుజ్జమ్మ మృాఎతుడు హిమానీ భార్య తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృాఎతి చెందారు. వీరితోపాటు కొత్తగూడెం మండలం ఇల్లందు కు చెందిన సత్యవతి. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన పోలేపల్లి భూలక్ష్మి. పాలకుర్తి మండలం నారబోయిన గూడెం గ్రామానికి చెందిన తిరుపెల్లి నాగమ్మ .తొరూరు మండలం వెలికట్ట గ్రామానికి చెందిన జాటోతూ బాలాజీలు తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిని మెరుగైన వైద్యం కోసం ఎంజిఎంకు తరలించినట్లు కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపారు. బాధిత కుటుంబాలను స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి .కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. సిపిఐ ఎం.ఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిళ్ళ రమేష్ రాజా. జిల్లా కార్యదర్శి గుమ్మడిరాజుల సాంబయ్య. క్షతగాత్రులను పరమార్శించి మృాఎతుల కుటుంబాలకు సంతాపాన్ని తెలియజేశారు.

# ఆహారపు అలవాట్లతో సంపూర్ణ ఆరోగ్యం

దేశ ప్రధాన సమస్యల్లో పేదరికం, అధిక జనాభా, అవిద్య, ప్రజారోగ్యం, ఆర్థిక – సామాజిక అసమానతలు లాంటి పలు సమస్యలతో పాటు ఆహార అభద్రత సంక్షోభం అనాదిగా వెంటాడుతున్నాయి. నేడు ఆహార భద్రత సాధనలో కొంత మెరుగైన ఫలితాలను సాధించిన భారతంలో పోషకాహార భద్రత మాత్రం అందని ద్రాక్షే అవుతున్నది. ముఖ్యంగా పోషకాహార లోప విష వలయంలో చిక్కిన బాల భారతం రాబోయే నవతరానికి ప్రమాద ఘంటికలు మోగిస్తున్నది. ఆహార లభ్యతతో ఆరోగ్యం సిద్ధించదని, పోషకా హార లభ్యతే సమాజ ఆరోగ్యానికి సంరక్షణ గొడుగుగా ఉపకరిస్తుందని మనకు తెలుసు. పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మింపబడుతుందని, పోషకాహార ప్రయోజనాలను అన్ని వర్గాల ప్రజలకు వివరించడానికి కేంద్ర మహిళ–శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ "ఫుడ్ అండ్ న్యూట్రిషన్ బోర్డ్" సౌజన్యంతో 1982 నుంచి ప్రతి ఏట సెప్టెంబర్ 1 నుంచి 7వ తేదీ వరకు "జాతీయ పోషకాహార వారోత్సవాలు (నేషనల్ న్యూట్రిషన్ వీక్)" నిర్వహించడం ఆనవాయితీగా మారింది. సెప్టెంబర్ మాసాన్ని "జాతీయ పోషకాహార మాసం"గా కూడా పాటిస్తూ "భవిష్యత్తుకు ఇంధనం(ఫుయల్ ఫర్ ది ఫ్యూచర్)" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతున్నది. జాతీయ పోషకాహార వారోత్సవాలు–2024నినాదంగా "ప్రారంభం నుంచే సరైన పోషకాహారం అందిద్దాం (ఫీడింగ్ స్మార్ట్ రైట్ ఫ్రమ్ స్టార్ట్)" అనబడే అంశాన్ని తీసుకొని అవగాహన కల్పిస్తున్నారు. ప్రజారోగ్య సాధనకు పునాది పోషకాహారమే. పోషకాహారం తీసుకోవడంతో గుండె జబ్బులు, గుండె పోటు, మధుమేహం, క్యాన్సర్ లాంటి జబ్బులు దూరం అవడమే కాకుండా సంపూర్ణ మానసిక–శారీరక ఆరోగ్యం కూడా సిద్ధిస్తుంది. ఇండియాలో ఐదేళ్లలోపు బాలల్లో ప్రతి ముగ్గురిలో ఒకరు దీర్ఘకాలం పాటు పోషకాహార కొరల్లో చిక్కి శరీరక ఎదుగుదల లోపంతో (స్టంటెడ్ గ్రోత్) బాధపడుతున్నట్లు తెలుస్తున్నది. పోషకాహార లోపం, పేదరికం, అవిద్య, సురక్షిత నీటి కొరత, పరిసరాల అశుభ్రత లాంటి సమస్యల కారణంగా బాలల శారీరక–మానసిక ఎదుగుదల కుంటుపడుతున్నది. సాధారణ ప్రజలతో పాటు మహిళలు, గర్భిణీలు, కుటుంబ పెద్దలు, నిరక్షరాస్యులు వంటి వర్గాలతో పాటు పోషకాహార లోపం పట్ల విద్యాలయాల్లో తప్పనిసరిగా అవగాహనలు కల్పించాలి. పోషకాహార అంశాలను పాఠ్యాంశాల్లో చేర్చడం ఎంతో మేలును చేస్తుంది. ప్రజల, స్వచ్ఛంద సంస్థలు, పౌర సంఘాలు, ప్రభుత్వ శాఖలు, ప్రజారోగ్య వ్యవస్థల సమన్వయంతో పోషకాహార ప్రయోజనాలను గ్రామీణ స్థాయికి చేర్చడం జరగాలి. సమతుల పోషకాహారంలో ఎదుగు దల కు అవసరమైన పిండి పదార్థాలు, ఒమెగా–3 కొవ్వులు, మాంస కృత్తులు, నీరు, విటమిన్లు, ఖనిజ లవణాలు, పీచు పదార్థాలు లాంటివి తప్పనిసరిగా సరైన పాళ్లలో అవసరం అవుతాయి. ఈ పదార్థాలు సమపాళ్ళలో ఉన్న ఆహారాన్ని మాత్రమే "సమతుల ఆహారం(బ్యాలెన్స్డ్ డయట్)"గా పిలుస్తారు.బాలల్లో వయసుకు తగిన పొడవు, బరువు, చురుకుదనం, శక్తి కలిగి ఉండడానికి పోషకాహారం దోహదపడుతుంది. వ్యాధినిరోధక శక్తి సమకూరడం, మానసిక స్థితుల్లో సమతుల్యత, జీవిత కాలం పెరగడం, దీర్ఘకాలిక జబ్బులకు దూరంగా ఉండడం, క్రియాశీలత పెరగడం, వృత్తిలో సాఫల్యతలు, ఏకాగ్రత పెరగడం, ఎల్లవేళల ఆరోగ్యం సిద్ధించడం, సంపూర్ణ ఆరోగ్యంతో ఆర్థిక చిక్కులు దూరం కావడం, దేశాభివృద్ధిలో పాలు పంచుకోవడం లాంటి పలు పోషకాహార ప్రయోజనాలు కలుగుతాయని తెలుసుకోవాలి.

జాతీయ పోషకాహార వారోత్సవాల వేదికగా పోషకాహార ప్రయోజనాలను సామాన్యులకు అవగాహన పరచడానికి పలు సభలు, సమావేశాలు, సదస్సులు, కార్యశాలలు, పోషకాహార ప్రదర్శనలు, విద్యాలయాల్లో పోషకాహార అంశాల్లో పోటీలు, వైద్యరోగ్య శిబిరాలు, వంటల పోటీలు, రైతులకు అవగాహనలు, సామాజిక వనాల నిర్వహణలు, ఆన్‌లైన్/సామాజిక మాధ్యమ వేదికగా ప్రచారాలు, వెల్ బేబీ షోల నిర్వహణ లాంటివి నిర్వహిస్తున్నారు. మూలిగే నక్కపై తాటి పండు పడినట్లు, పేదరికంతో పోరాడుతున్న ప్రపంచ మానవాళి జీవితాల్లో కరోనా విపత్తు పిడుగులా పడడం, అన్ని వర్గాల ప్రజలకు తీవ్రమైన దీర్ఘకాలిక ఆహార అభద్రత కమ్ముకోవడం జరగడం విచారకరం. అన్ని రకాల పండ్లు, కూరగాయలు, ఆకు కూరలు, అతిగా పాలిష్ చేయని బియ్యం/గోధుమలు, డ్రై ఫ్రూట్స్, ఓట్స్, కీర దోసకాయలు/క్యారెట్/బీట్ రూట్ సలాడ్స్, చేపలు, తృణధాన్యాలు, ప్రోటీన్ ఫుడ్స్, గుడ్లు, మాంసం, చిక్కుళ్లు, సంతృప్త ట్రాన్స్ కొవ్వులు, అనారోగ్య కొవ్వు పదార్థాల వాడకాన్ని తగ్గించడం, పరిమిత పిండి పదార్థాలు లాంటి పోషకాహారాలను తీసుకోవడానికి ప్రయత్నాలు చేయాలని సూచిస్తున్నారు.

ఫాస్ట్ ఫుడ్స్, నిల్వ ఉంచిన ప్యాకెట్ ఫుడ్స్, శీతలపానీయాలు, నూనెలో ఫ్రై చేసిన పదార్థాలు, కొవ్వులు తక్కువగా ఉన్న ఆహారం, లవణం/సోడియం/షుగర్/కొవ్వులు అధికంగా ఉన్న పదార్థాలు, ఫ్రిజ్‌లో నిలువ ఉన్న ప్యాకెట్ ఫుడ్స్, చాక్లెట్లు, సోడా పానీయాలు, ఎరుపు రంగు మాంసం, అధిక లవణాలున్న స్నాక్స్, ప్రాసెస్డ్ ఫుడ్, స్ట్రీట్ ఫుడ్స్ లాంటి పలు రకాలైన ఆహారాల నుంచి దూరంగా ఉండాలని అవగాహన కల్పించాలి.

పోషకాహారమే సంపూర్ణ ఆరోగ్య మహాభాగ్యమని నినదిద్దాం. అభాగ్యులైన బక్కచిక్కిన భారతానికి పోషకాహార గొడుగు పట్టి ఆరోగ్యకర సమాజ స్థాపనకు సిద్ధం అవుదాం. బాలలు, గర్భిణులు, శిశువులకు పోషకాహారం అందిస్తే ఆరోగ్యకర భవిత నిర్మితమవుతుందని నమ్ముదాం. పళ్లెం నిండా పచ్చడి మెతుకులతో కడుపు నింపుకోవడం సరికాదని, పోషకాహారాన్ని రెండు ముద్దలు తిన్నా మేలు అని ప్రచారం చేద్దాం. పోషకాహార లోపాన్ని తరిమి వేస్తూ, ఆరోగ్య సౌభాగ్య భారతాన్ని నిర్మించడంలో మనందరం భాగస్వాములం అవుతూ, రేపటి ఆరోగ్య బాల భారతాన్ని నిర్మించుకుందాం.

# ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారం ఎప్పటికి?




**డాక్టర్. ఎస్. విజయ భాస్కర్,**
**9290826988**

- జీ.వో 317 తో స్థానికులు స్థానికేతరులైన వైనం
- జీ.వో 317 తో స్థానికులు స్థానికేతరులైన వైనం ఫ్రెండ్లీ ప్రభుత్వం అంటూనే విషం చిమ్మిన గత ప్రభుత్వం
- నేడు పి.ఆర్.సి. ప్రకటిస్తారనే ఆశతో ఎదురు చూపులు
- ఉచిత వైద్య సదుపాయం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది
- డబ్బులు చెల్లించి రీ యంబర్స్ మెంట్ చేసుకోమని ఉచిత సలహాలెందుకు?

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు గత దశాబ్ద కాలంగా అపరిష్కృతంగా ఉన్నాయి.గతంలో తెలంగాణ రాష్ట్రంలోని 10 జిల్లాలను 33 జిల్లాలుగా మార్చడం ఉద్యోగ ఉపాధ్యాయ సర్దుబాటు పేరుతో 317 జీ.వో తేవడంతో స్థానికులు స్థానికేతరులు మారడం జరిగింది. స్పౌజ్ కేసులు పెండింగ్లో ఉన్నాయి.ఐదు డి.ఏ ల కోసం ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులు ఎప్పుడు ఇస్తారో అని ఎదురు చూస్తున్నారు.పి.ఆర్.సి. గడువు దాటి సంవత్సరం పూర్తి అయినందుకు పి.ఆర్.సి. ప్రకటిస్తారనే ఆశతో ఎదురు చూస్తున్నారు. గత ప్రభుత్వం లో ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను ప్రజా ప్రభుత్వం లో పరిష్కారం లభిస్తుందని ఆశతో ఎదురు చూస్తున్నారు. గత ప్రభుత్వం ఫ్రెండ్లీ ప్రభుత్వం అని అంటూనే ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల వ్యతిరేకంగా పని చేసింది.నిరసనలు తెలియజేయడానికి ఇందిరా పార్క్ లోని ధర్నా చౌక్ ను తొలగించింది.

రేవంత్ సర్కార్ వచ్చిన తర్వాత ధర్నా చౌక్ లో నిరసనలకు తిరిగి అనుమతి ఇచ్చింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆరోగ్య విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయల సంక్షేమం కోసం పని చేస్తుందని, ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల బాధ్యతను చూడాల్సిన బాధ్యత ప్రభుత్వందేనని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ లోనూ, పదోన్నతులు పొందిన టీచర్స్ తో ముఖాముఖి సమావేశంలోను అనేక సమావేశాలలో అంటుండడంతో ఉద్యోగ, ఉపాధ్యాయులు ఉచిత వైద్య సదుపాయం కల్పించాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉందనే విషయాన్ని చర్చించుకుంటు న్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, జర్నలిస్టులకు జారీ చేసిన హెల్త్ కార్డులు ప్రయివేట్, కార్పొరేట్ ఆసుపత్రుల్లో, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లలో ఎక్కడ పని చేయడం లేదు. అనారోగ్యానికి గురైనప్పుడు ఆసుపత్రులకు వెళ్లి హెల్త్ కార్డులు చూపిస్తే ఇవి దేనికీ పనికి రావని, డబ్బులు చెల్లించి రీ యంబర్స్ మెంట్ చేసుకోమని ఉచిత సలహాలు ఇస్తున్నారు. ఐదు లక్షలు,పది లక్షలు, ఇరవై లక్షలు ఇంకా అధిక మొత్తలలో ఎంత డబ్బు ఖర్చు పెట్టి వైద్యం చేపించిన ప్రభుత్వం మాత్రం రెండు లక్షల రూపాయల లోపే రీ యంబర్స్ మెంట్ కింద మంజూరు చేస్తున్నారు.

**నగదు రహిత వైద్యం జీ.వో**

తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం, గెజిటెడ్ అధికారుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర పూర్వ వైద్య శాఖ మంత్రి హరిష్ రావు గారిని కలిసి నగదు రహిత వైద్యాన్ని అందించాలని కోరారు.పీఆర్సీ కమిటీ రికమండేషన్ చేసినట్లు బేసిక్ పే నుంచి ఒక్క శాతం హెల్త్ స్కీం కింద ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని లేకపోతే ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్షనర్లకు అన్ని ప్రయివేటు, స్పెషాలిటీ,సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ లలో నగదు రహిత వైద్యాన్ని అందించాలని కోరితే జు.వో విడుదల చేస్తామని హామీ ఇచ్చి నెలలు గడిచినా నగదు రహిత వైద్యాన్ని అందించడంలో తాత్సర్యం ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు.

ప్రజా ప్రభుత్వం అంటున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ,ెన్షనర్లకు,వారి కుటుంబ సభ్యులకు ఉపయోగపడే విషయం లో జోక్యం చేసుకోవాలని కొరుకుతున్నారు.ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు సంపూర్ణ ఆరోగ్యం ఉండేటట్లు చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు.చిన్న జ్వరం వచ్చి ఆసుపత్రికి వెళ్లిన రక్తపరీక్ష, స్కానింగ్,ఎక్స్ రే,ఈ.సి.జి.టి.ఎం.టి, ప్లేట్ రేట్ కరోనా టెస్ట్ అంటూ లేనిపోని టెస్టు లు రాసి లక్షలకు లక్షలు వసూలు చేస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు అప్పుల పాలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**కొంత మంది నకిలీ డాక్టర్ లు:**

తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో కొంత మంది డాక్టర్ల అవతారం ఎత్తి అనేక మంది ప్రాణాలను బలి తీసుకుంటున్నారు. ఆర్.ఎం.పిలు, మెడికల్ దుకాణాల యజమానులు, ఫార్మసీ చేసిన విద్యార్థులు,నార్వే, ఉక్రెయిన్, రష్యా మిగతా విదేశాల్లో చదవనప్పటికి ప్రజలకు వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. వైద్యం వికటిస్తే నగరంలోని ప్రయివేటు, స్పెషాలిటీ హాస్పిటల్ లకు పంపుతున్నారు.ప్రతిరోగి వైద్యం లో అయ్యే చార్జీలలో కనీసం 30 శాతం నుండి 50 శాతం వరకు రోగిని ప్రయివేటు, స్పెషాలిటీ హాస్పిటల్స్ కు పంపిన వారికి చెల్లిస్తున్నట్లు బాహాటంగా గానే వైద్యులు అంగీకరిస్తున్నారు.విదేశాల్లో చదివిన డాక్టర్ లు వారి పేరు కింద డిగ్రీ లు రాయకుండానే అన్ని ఆపరేషన్ లు చేస్తూ లక్షలకు లక్షలు సంపాదిస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో విదేశాల్లో వైద్య విద్యను అభ్యసించిన వారు ఇక్కడి మెడికల్ కౌన్సిల్ వారు నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన తర్వాతనే వైద్య వృత్తిని ప్రారంభించాలి.ప్రతి డాక్టర్ తాను ఏమి చదివారో, వారు ఎందులో స్పెషలైజేషన్ చేసారో తెలియజేస్తూ బోర్డు లు పెట్టాలనే నిబంధనలు ఉన్నా దానిని ఎవ్వరూ పట్టించుకో వటం లేదు.కొంత మంది డాక్టర్లు 20 మందికి మాత్రమే చూస్తామని 20 మందికి టోకెన్లు జారీ చేస్తామని వారు మాత్రమే డాక్టర్ల దగ్గర చూపించుకోవడానికి అర్హులని చెప్పి సెల్ ఫోన్ లు స్విచ్ ఆఫ్ లో పెట్ట డం, సెల్ ఫోన్ కలిస్తే టోకెన్లు అయిపోయాయని చెప్తూ ఎవ్వరూ ఎక్కువ డబ్బు లు ఇస్తే వారికి మాత్రమే టోకెన్లు జారీ చేస్తు న్నా రు.కడుపు నొప్పి, కిడ్నీ లో రాళ్లు, తలనొప్పి,మెడ నొప్పి, కంటి సమస్యలతో డాక్టర్ ల దగ్గరికి వెళ్తే టోకెన్ ల సిస్టం అని టోకెన్లు అయిపోయాయని చెప్తే ఏమి చేయాలో తెలియని అగమ్యగోచరంగా తయారవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గానీ వైద్య విధాన పరిషత్, లేదా వైద్య సంబంధ అధికారులు జోక్యం చేసుకొని నకిలీ డాక్టర్లపై చర్యలు తీసుకోవాలి. డాక్టర్ల పేరు కింద వారు చదివిన డిగ్రీ లు తెలియజేస్తూ బోర్డు లు పెట్టాలనే నిబంధనలు పాటించేటట్లు ఉత్తర్వులు జారీ చేయాలని ప్రజలందరూ కోరుకుంటున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అనేక పథకాలను ప్రజల కోసం ప్రవేశపెట్టినా ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్షనర్లకు ఉచిత వైద్యం అందించాలని కోరుతున్నారు. కేంద్ర ప్రభుత్వం గానీ, రాష్ట్ర ప్రభుత్వాలు గానీ ప్రజలకు ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉచిత న్యాయం కల్పిస్తే మిగతా ఉచిత పథకాల అవసరమే ఉండదు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజ నరసింహ గాని, వైద్య సంబంధిత అధికారులు తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు నగదు రహిత వైద్యాన్ని అందించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని, ప్రయివేటు, స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ లలో హెల్త్ కార్డులు చెల్లుబాటు అయ్యేటట్లు ఉత్తర్వులు జీ.వో జారీ చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు కోరుతున్నారు.

# ఎన్నికల సంఘం విధి నిర్వహణ-అపోహలు-అపార్థాలు

**డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్**
**9849328496.**

- హర్యానాలో అసెంబ్లీ ఎన్నికల తేదీ మార్పు దేనికి?
- అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న పాలక బిజేపి
- మహిళా రెజ్లర్ల ఆందోళనలు, వివాదాస్పద అగ్ని పథకం చుట్టుముడుతున్నాయి
- వ్యవసాయ రంగంలో సంక్షోభం తో రైతుల నిరసన ఉద్యమాలు
- అంతర్గత వర్గ పోరు ఎంతున్నా ఇండియా కూటమికి విజయం దక్కే ఆస్కారం

హర్యానాలో అసెంబ్లీ ఎన్నికల తేదీని అక్టోబర్ 1 నుంచి 5 కు మారుస్తూ భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) తీసుకున్న నిర్ణయాన్ని విపక్షాలు విమర్శలతో ముంచె త్తుతున్నాయి.ఈ తేదీ మార్పును బీజేపీ సమర్థించగా,విపక్షాలు గట్టిగా వ్యతిరేకిస్తున్నాయి. ప్రస్తుతం హర్యానాలో బీజేపీకి ఎదురు గాలి వీస్తుంది.దానితో బీజేపీకి ఓటమి భయం పట్టుకుంది. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో సంక్షోభం, రైతుల నిరసన ఉద్యమాలు, వారి డిమాండ్ల పై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి, ఉద్యమాలపై అణచివేత దోరణి, పారిశ్రామికీకరణలో హర్యానా వెనుకబాటు తనం,యువతలో నానాటికి పెరుగుతున్న నిరుద్యోగ పెనుభూతం, మహిళా రెజ్లర్ల ఆందోళనలు, వివాదాస్పద అగ్ని పథకం ఇలాంటి పరిష్కారం కాని అనేక సమస్యలు బీజేపీకి హర్యానాలో రాబోయే ఎన్నికల్లో చుక్కలు చూపించే సూచనలు కనిపిస్తున్నాయి.

పైగా... అంతర్గత వర్గ పోరు, ఇండియా కూటమికి ఉమ్మడి ఎన్నిక మేనిఫెస్టో లేకపోవడం,ఇతరత్రా అనేక అనైక్యతా లోపాలు ఉన్నప్పటికీ కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో అనుకూల ఫలితాలు రాబట్టే అవకాశం ఉందని విపక్షాలు,ప్రజాస్వామిక సంఘాలు, సంస్థలు అంచనా వేస్తున్నాయి. నిజమెంతో గానీ, ప్రధానంగా కాంగ్రెస్ లో మెరిట్ కన్నా బీజేపీ అనుసరిస్తున్న పాలనా వైఫల్యాలే బీజేపీకి నెగిటీవ్ ఫలితాలు వస్తాయని ఇటీవల పార్లమెంట్ ఎన్నికల ఫలితాల ఆధారంగా మీడియాలో ప్రచారం జరుగుతుంది.

ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం తేదీల మార్పుచేస్తూ అందుకు రెండు కారణాలు ప్రధానంగా చెబుతుంది.."వరస సెలవుల వల్ల ఓటింగ్ తగ్గకూడదనే భావన,అసోజ్ అమావాస్య పుణ్య తిధి ఉన్నందున ఓటింగ్ తేదీని మార్చాలని ఆల్ ఇండియా బిష్ణోయ్




మహాసభ అభ్యర్థన చేసిందనీ" అందువల్ల తేదీలు మార్చామని చెబుతుంది.

కానీ, తేదీలు మార్చటంలో అసలు ఉద్దేశ్యం... అధికార బీజేపీకి ఎన్నికల ప్రచార సమయాన్ని పెంచటం కోసమేనని విపక్షాలు ఆరోపిస్తున్నాయి.ఎన్నికస సంఘం చెప్పే మాటలు కేవలం కుంటి సాకు మాత్రమేనని అవి అంటున్నాయి.ఇప్పుడు కౌంటింగ్ తేదీ కూడా అక్టోబర్ 4న కాకుండా 8కి మారింది.హర్యానాతో పాటు జమ్ము కాశ్మీర్ అసెంబ్లీ ఓట్ల లెక్కింపు జరగనుంది. నిజానికి సాంస్కృతిక,ధార్మిక ఉత్సవాలకు అడ్డు రాకుండా పోలింగ్ తేదీలను మార్చడం అనేది కొత్తేమీ కాదు. ఎన్నికల సంఘం గతంలో కూడా ఆ పని చేసింది. అయితే ఎన్నిక తేదీలు,ఫలితాలు వెల్లడించేదుకు సరైన,సహేతుకమైన కారణాలు ఉండటం సబబుగా ఉంటుంది. అకస్మికంగా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, ఉదాహరణకు అకాల ఎడతెగని వర్షాలు, వరదలు,అగ్ని ప్రమాదాలు, భూకంపాలు, శతృదేశాల మెరుపు దాడి,అంతర్గత కల్లోలం, వైరస్ ల విజృంభణ మొదలైన అనూహ్య పరిణామాలు సంభవించినప్పుడు ఎన్నికల సంఘం ఏనిర్ణం అయినా తీసుకున్నా... ఎన్నికల షెడ్యూల్ లో మార్పులు చేసినా,రద్దు చేసినా ఆక్షేపణ ఉండదు.అంతే కానీ ఏవో అసంబద్ధ కారణాలతో ఎన్నికల తేదీలు మార్చటం సరైంది కాదు.అనేక అనుమానాలకు తావిస్తుంది. ఎన్నిక షెడ్యూల్ ను రూపొందించేటప్పుడే క్యాలెండర్ ను దగ్గర పెట్టుకొని అన్ని అవరోధాలను ముందుగానే పసిగట్టి టైంటేబుల్ నిర్ణయించుకోవాలి కదా? ఒక సాధారణ స్కూల్ తన వార్షిక విద్యా ప్రణాళికను రూపొందించేటప్పుడు ఎన్నో ముదొస్తు,పండుగలు,ఇతరత్రా పరిణామాలను దృష్టిలో పెట్టుకుంటాయి. అలాంటప్పుడు భారత ఎన్నికల సంఘం ముందొస్తు ప్రణాళికతో వ్యవహరించక పోవటం...అసహజంగా,అసంబద్ధంగా కనపడుతుంది.విపక్షాల అపోహలకు, అపార్థాలకు అతీతంగా ఎన్నికల సంఘం నిష్పాక్షికంగా వ్యవహరించటం రాజ్యాంగ విధి.అప్పుడే ఎన్నికల సంఘానికి ప్రజలనుండి, ప్రజాస్వామిక వాదుల నుండి నైతిక మద్దత్తు లభిస్తుంది.నిజానికి ఎన్నికల తేదీలు మార్పులు చేసినంత మాత్రాన.. .. ప్రజలు ఒక నాయకునిపట్ల, లేదా పార్టీ పట్ల ఏర్పర్చు కున్న అభిప్రాయాలు అంత తొందరగా మారిపోతాయి.. .ఎన్నికల ఫలితాలు తమకు అనుకూలంగా వస్తాయని భావించటం కూడా సహేతుకం కాదు.

# బిగ్ బాస్ రియాల్టీ షో లతో యువత పెడ ధోరణి

**డాక్టర్. ఎస్. విజయ భాస్కర్**
**9290826988**

బిగ్ బాస్ రియాల్టీ షో 8 వ సెషన్ సెప్టెంబర్ ఒకటి నుండి ప్రారంభమైనది. మొత్తం 14 మంది యువతీ, యువకులు బిగ్ బాస్ షో ఆటలో పాల్గొనడానికి ఉభయ తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములలోని వారు పాల్గొంటున్నారు.ఏడు మంది అబ్బాయిలు ఏడు మంది అమ్మాయిలు ఒకే గదిలో ఉండి బిగ్ బాస్ పెట్టిన ఆటలను ఆడి తమ ప్రతిభను చాటుకోవాలి దీని వలన ఎవరికి ప్రయోజనం అనేది అర్థం కాని ప్రశ్న గా మారింది. అనేక మంది కుటుం బ సభ్యులతో కలిసి ఈ బిగ్ బాస్ రియాల్టీ షో ను చూస్తున్నారు. ముఖ్యంగా యువతీయువకులు, విద్యార్థిని, విద్యార్థులు ఎక్కువగా ఆకర్షితులవుతున్నారు.

కుటుంబ సభ్యులతో కలిసి చూడటానికి కొన్ని అసభ్యకరమైన ప్రవర్తనలు సభ్యసమాజం తల దించుకునేలా ఉంది. సెన్సార్ బోర్డు అనుమతి ఏ విధంగా వస్తుందో తెలియడం లేదు. సెలబ్రిటీలను వారి వారి వ్యాపకాల నుండి ఉపశమనం కలుగిస్తూ కొన్ని వారాలు వారిని ఏకాంతంగా పెట్టీ వారి మనస్తత్వాలను పరిశీలిస్తుంటారు. ఇది రేపటి యువతరానికి ఆదర్శంగా నిలవాలనేది అసలు విషయం. కాని అక్కడ జరుగుతున్న వ్యవహారం మరొక రకంగా ఉంది. పెండ్లి కాని యువతి, యువకులను ఒక రూం లో ఉంచి పాశ్చాత్య దేశాల మాదిరిగా సహజీవనానికి ప్రేరేపించి నట్లు కనిపిస్తుంది. ప్రేమలు, గొడవలు, కౌగిలింతలు, అరుపులు, ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. వారి వేష ధారణ పాశ్చాత్య దేశాల మాదిరిగా ఉంటుంది కానీ భారత దేశ సంస్కృతి సంప్రదాయాల ఆనవాళ్ళు ఎక్కడ కనబడటం లేదు.

దీని నుండి ఈ తరం గాని భవిష్యత్తు తరాలు గాని ఏమి నేర్చుకుంటారనేది అంతు చిక్కని ప్రశ్న ? గా మారింది. హిందీ లో ఉన్న దాని మాదిరిగా తెలుగులోనూ ప్రవేశపెట్టాలనే జిజ్ఞాస నుండి పుట్టినదే తెలుగులో బిగ్ బాస్ రియాల్టీ షో. హిందీ లో ఉత్తరాది రాష్ట్రాలోనీ వారు ఎక్కువగా ఉంటారు. హిందీ బిగ్ బాస్ రియాల్టీ షో లో పాల్గొంటున్న వారు పాశ్చాత్య నాగరికత, పాశ్చాత్య వేషధారణ ఉంటుంది. కాని తెలుగు లో ఆ విధంగా కాకుండా సంస్కృతి సంప్రదాయాల కు పెద్ద పీట వేస్తారు. కాని దీనికి పూర్తిగా విరుద్ధంగా తెలుగులో బిగ్ బాస్ రియాల్టీ షో నడుస్తుంది. ఆడ,మగ అనే తేడా లేకుండా ఒకరిపై ఒకరు పడటం చూసే వారికి ఇబ్బంది కరంగా ఉంటుంది. జంటలు, జంటలుగా ఏర్పడటం ఒంటరిగా కబుర్లు చెప్పుకోవడం లాంటివి చేస్తున్నారు. బిగ్ బాస్ రియాల్టీ షో చూసే వారికి అభ్యంతరకర సన్నివేశాలు ఉంటున్నాయి.బిగ్ బాస్ రియాల్టీ షో లో పాల్గొంటున్న వారు ఎవరూ అనేది ప్రశ్న ? సెలబ్రిటీలను తీసుకొని వారి వ్యాపకాలను పరిశీలించాలి. కాని సెలబ్రిటీలు రావడానికి ఇష్టపడకపోవడంతో సినిమా లలో, సీరియల్లో చిన్న చిన్న పాత్రలు వేసిన వారిని, యు ట్యూబ్ చానెల్ లో నటించే వారిని తీసుకొని బిగ్ బాస్ రియాల్టీ షో ను చూపిస్తున్నారు. బిగ్ బాస్ రియాల్టీ షో తర్వాత అందులో వెళ్లి వచ్చిన వారు సెలబ్రిటీ లు అవుతున్నారు.

రాత్రి సమయంలో వచ్చే బిగ్ బాస్ రియాల్టీ షో ను నిషేధించాలి.ఈ షో ద్వారా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు విఘాతం కలుగుతుంది. బిగ్ బాస్ రియాల్టీ షో లో పాల్గొంటున్న వారి అరుపులు, గొడవలు, ఆరోపణలు చేసుకోవడం, కౌగిలింతల ప్రభావం అటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ,ఇటు తెలంగాణ రాష్ట్రంలోని యువతరం పై పడుతుంది.మన దేశ సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచంలో అన్ని దేశాలకు ఆదర్శం.దీనినీ కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. రియాల్టీ షో లలో ప్రేమ, ప్రేమ అనే పదాలు ఎక్కువగా వినియో గిస్తున్నారు.అతనితో ఆమెకు ప్రేమ, ఆమెతో అతనికి ప్రేమ అంటూ పాశ్చాత్య వేషధారణలతో యువతరాన్ని తప్పు దోవ పట్టిస్తున్నారు. ఇప్పటి వరకు జరిగిన ఏడు సెషన్ లలో ఎంతో మంది బిగ్ బాస్ షో లలో ఉన్నప్పుడు ప్రేమ పేరుతో దగ్గరైబిగ్ బాస్ షో తర్వాత ఎవరి జీవితాలు వారివి. విద్యార్థులు, యువకులు గతం గురించి భవిష్యత్తు గురించి ఏమి ఆలోచించకుండా ఆకర్షణ పేరుతో అందమైన భవిష్యత్తును అగమ్యగోచరంగా మార్చుకుంటు న్నారు. ఇప్పటి వరకు బిగ్ బాస్ షో లలో ప్రేమ వ్యవహారం నడిపిన వారు ఏ ఒక్కరూ నిత్య జీవితంలో వివాహాలు చేసుకున్న దాఖలాలు ఒక్కటి లేవుబిగ్ బాస్ షో లలో కన్పించాలని ఎంతో మంది యువకులు గ్రామాలను వదిలి హైదరాబాద్ బాట బిగ్ బాస్ షో లలో ఏ విధంగా నైన ఆడాలని ( పాల్గొనాలని ) గ్రామాలలో వ్యవసాయాన్ని, కుల వృత్తులను వదిలి హైదరాబాద్ బాట పడుతున్నారు.యూ ట్యూబ్ లను చేస్తూ బిగ్ బాస్ షో లలో పాల్గొనబోతున్నానంటు హంగామా చేస్తూ అందరి దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు.

అందరి దృష్టిలో చులకన గా మారుతున్నారు. బిగ్ బాస్ షో ఎనిమిదవ సెషన్ లో అనేక మంది యూ ట్యూబ్ ద్వారా సెలబ్రిటీలు అయిన వారే ఎక్కువగా ఉన్నారు.ఇరవై నాలుగు గంటలు అన్ స్టాపబుల్ షో గా ప్రసారం చేస్తున్నారు.వారి వ్యక్తిగతమైన జీవితాలలో తొంగి చూడటమే బిగ్ బాస్ ముఖ్య ఉద్దేశం. సినీ నటి, నటులను పెద్ద పెద్ద సెలబ్రిటీలను తీసుకొని వచ్చి వారి మనస్తత్వాన్ని తెలుసుకోవడం బిగ్ బాస్ షో యొక్క ముఖ్య ఉద్దేశ్యం.కాని బిగ్ బాస్ షో ఎనిమిది లో మాత్రం టి.వి.సీరియల్ వారినే ఎక్కువగా పిలిచారు.వారు మాట్లాడే మాటలు జుగుప్స కారంగా ఉంటున్నాయి.ఇంటిల్లిపాది కలిసి చూసేటట్లు ఉండడం లేదు.భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను దెబ్బ తీస్తూ యువతను పెడ ధోరణి పుట్టిస్తున్నా బిగ్ బాస్ షో లాంటి ఆటలను నిషేదించాలని అనేక మంది కోరుకుంటున్నారు.సెన్సార్ బోర్డు అనుమతి ఇవ్వకూడదని అంటున్నారు.అనేక మంది రాజకీయ నాయకులు, విద్యార్థి, యువజన, మహిళా, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు బిగ్ బాస్ షో ను అందరూ వ్యతిరేకిస్తున్న ప్రభుత్వం అనుమతి ఇవ్వడం ఆందోళన కరమైన,విచారించదగిన విషయం.బిగ్ బాస్ షో అనుమతి ని రద్దు చేసి మన సంస్కృతి, సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను పరిరక్షించాలి.

# బెంగాల్ అసెంబ్లీలో హత్యాచార నిరోధక బిల్లు

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్లో వైద్యురాలి ఘటన ప్రకంపనలు సృష్టిస్తోంది. తీవ్ర విమర్శల నేపథ్యంలో.. అసెంబ్లీలో మంగళవారం బెంగాల్ ప్రభుత్వం హత్యాచార నిరోధక బిల్లును ప్రవేశపెట్టింది. 'అపరాజిత విమెన్ అండ్ చైల్డ్ బిల్లు' పేరిట దానిని తీసుకువచ్చింది. ఇందుకోసం ప్రత్యేక సెషన్ను నిర్వహిస్తోంది. చర్చ తర్వాత ఏకగ్రీవంగా ఆమోదం లభించింది. ఈనేపథ్యంలో ముఖ్యమంత్రి మమతా అసెంబ్లీలో మాట్లాడారు. ఈ బిల్లు చరిత్రాత్మకమని వ్యాఖ్యానించారు. "సీబీఐ నుంచి న్యాయం కోరుతున్నాం. దోషులకు మరణశిక్ష విధించాలని కోరుతున్నాం. బిల్లుపై గవర్నర్ సంతకం చేయాలని విపక్షాలు అడగాలి. దానిని అమలు చేసే బాధ్యత మాది. ఈ బిల్లు ద్వారా కేంద్రచట్టంలోని లోపాలను సరిద్దిద్దే ప్రయత్నం చేస్తున్నాం. సత్వర విచారణ,బాధితులకు న్యాయం లభించడం ఈ బిల్లు లక్ష్యం. ఒకసారి ఈబిల్లు పాస్ అయితే.. ప్రత్యేక అపరాజిత టాస్క్ ఫోర్సు ఏర్పాటు చేస్తాం. యూపీ, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో మహిళలపై అసాధారణ స్థాయిలో నేరాలు జరు గుతున్నాయి. ఉన్నావ్, హాథ్రస్ కేసుల్లో న్యాయం గురించి ఎవరూ మాట్లాడటం లేదు. కానీ బెంగాల్లో మహిళలకు కోర్టుల్లో న్యాయం లభిస్తుంది. మీవలే నేను ప్రధాని, హోంమంత్రిపై నినాదాలు చేస్తే ఎలా ఉంటుంది? మహిళ రక్షణ కోసం సమర్థవం తమైన చట్టాలు తీసుకురాలేని ముఖ్యమంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేయండి" అని ముఖ్యమంత్రి మమతా పేర్కొన్నారు.



# బ్రూనైలో ప్రధాని మోడీ పర్యటన



● మోడీకి ఘన స్వాగతం పలికిన క్రౌన్ ప్రిన్స్ ● హిస్ రాయల్ హైనెస్ ప్రిన్స్ హాజీ అల్-ముహతాదీ బిల్లాహ్ ● బ్రూనై సుల్తాన్ హాజీతో పాటు రాజకుటుంబీకులతో మోడీ భేటీ ● 2 రోజుల పర్యటనలో దౌత్య సంబంధాల బోలపేతంపై మోడీ ఫోకస్

బ్రూనై: మూడు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం భారత ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం ఉదయం బ్రూనై దారుస్సలాం, సింగపూర్ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. సుల్తాన్ హాజీ హసనాల్ బోల్కియా ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ బ్రూనై దారుస్సలాంలో పర్యటిస్తున్నారు. బ్రూనై దేశానికి చేరుకున్న మోడీకి ఆ దేశ క్రౌన్ ప్రిన్స్, హిస్ రాయల్ హైనెస్ ప్రిన్స్ హాజీ అల్-ముహతాదీ బిల్లాహ్ ఘన స్వాగతం పలికారు. ఇక, తన పర్యటనలో, సుల్తాన్ హాజీ హసనల్ బోల్కియాతో పాటు బ్రూనై రాజ కుటుంబ సభ్యులతో ప్రధాని చర్చించనున్నారు.
రెండు రోజుల పర్యటనలో భాగంగా ఇరు దేశాల మధ్య ఉన్న 40 ఏళ్ల దౌత్య సంబంధాలను ఈ టూర్ లో బలోపేతం చేసుకోనున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ తన ట్వీట్లో "బ్రూనై దారుస్సలాంలో అడుగుపెట్టాను.. ఇరు దేశాల మధ్య బలమైన సంబంధాల కోసం ఎదురు చూస్తున్నాం.. ముఖ్యంగా వాణిజ్య, సాంస్కృతిక సంబంధాలను పెంచడంలో ఈ పర్యటన ఎంతో ముఖ్యమైంది అన్నారు. అలాగే, భారతదేశం- బ్రూనై దేశాల మధ్య 40 సంవత్సరాల దౌత్య సంబంధాలను జరుపుకుంటున్నాయి. ఈ విషయాన్ని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఎక్స్ వేదికగా పోస్టో తెలిపారు. "ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బ్రూనైకు చేరుకున్నారు.. ఇది ఒక భారతీయ ప్రధానమంత్రి యొక్క మొట్టమొదటి ద్వైపాక్షిక పర్యటన అని చెప్పుకొచ్చారు.
ఇక,బ్రూనై పర్యటనలో సుల్తాన్ హాజీ హసనల్ బోల్కియా, ఇతర రాజకుటుంబ సభ్యులతో ప్రధాని మోడీ సమావేశం కానున్నారు. ప్రధాని మోడీ బ్రూనై పర్యటన మూడోసారి ప్రధాని పీఠం అధిరోహించాక చేస్తున్న తొలి ద్వైపాక్షిక పర్యటన. బ్రూనై పర్యటన ముగిశాక సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్ ఆహ్వానం మేరకు సింగపూర్ వెళ్లనున్నారు.

# బ్రూనై రాజు హసనల్ బోల్కియా విలాస జీవితం



● ఒక్కసారి హెయిర్ కట్ కు రూ.16 లక్షలు ● బార్బర్ కోసం ప్రైవేట్ జెట్ లో లండన్ కు ప్రయాణం ● బ్రూనైకి 7వేల మైళ్ల దూరంలో ఉన్న లండన్ ● 1700 గదుల రాజభవనం..గ్యారేజీలో 7,000 లగ్జరీ కార్లు

బ్రూనై: ప్రధాని నరేంద్ర మోడీ బ్రూనై పర్యటనతో.. ఆ దేశ రాజు హసనల్ బోల్కియాకు విలాస జీవితంపై అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెల్లువెత్తుతున్నాయి. సుల్తాన్ కు ప్రపంచంలోనే అత్యంత విలాస పురుషుడిగా పేరుంది. ఆయన పేరిట అరుదైన రికార్డులున్నాయి. కేవలం ఒక్కసారి జుట్టును ట్రిమ్ చేయించుకోవడానికి లక్షల రూపాయలను మంచినీటి ప్రాయంగా వెచ్చిస్తారు. బ్రూనై రాజు విలాస జీవితంతోపాటు.. ఆయన కుటుంబం విశేషాలు చర్చనీయాంశంగా మారాయి. ప్రపంచంలో క్వీన్ ఎలిజిబెత్-2 తర్వాత అత్యధికకాలం పదవిలో ఉన్న పాలకుడిగా హసనల్ పేరిట రికార్డు ఉంది. ఈ సుల్తాన్ పూర్తిగా పాశ్చాత్యశైలిలో విలాసవంతమైన జీవితం గడుపుతున్నారు. ఆ రాజకుటుంబ సంపద విలువ 40 బిలియన్ డాలర్లకు పైగా ఉంటుందని అంచనా. ముఖ్యంగా ఆదేశంలోని చమురు-గ్యాస్ నుంచి వచ్చే సొమ్మే వారి ఆదాయవనరు. 1946లో రాజకుటుంబంలో జన్మించిన సుల్తాన్ విద్యాభ్యాసం విదేశాల్లో జరిగింది. 19 ఏళ్ల వయస్సులో తన కజిన్ పెంగ్రియన్ అనక సలేహ్ను వివాహం చేసుకొన్నారు. ఇది పెద్దలు కుదర్చిన పెళ్లి. ఆ తర్వాత బ్రిటన్లోని రాయల్ మిలటరీ అకాడమీలో శిక్షణ పూర్తి చేసుకొన్నారు. తండ్రి పదవి నుంచి దిగిపోవడంతో.. 1968లో రాజుగా అధికారం చేపట్టారు.

**బార్బర్ కోసం లండన్కు..:** బ్రూనై రాజు హెయిర్ కట్ కోసం ఏకంగా వేల కిలోమీటర్లు తన ప్రైవేటు జెట్లో 7,000 మైళ్లు ప్రయాణించి లండన్లోని ది డోర్చెస్టర్ హోటల్లోని మేఫెయిర్లో ఉన్న బార్బర్ వద్దకు వెళతారు. ఈ విషయాన్ని 2009లోనే డెయిలీ మెయిల్ పత్రిక పెద్ద కథనంగా రాసింది. అక్కడ దాదాపు 20 వేల డాలర్లను (రూ.16.5 లక్షలు)హెయిర్ కట్కు వెచ్చించేవారు.

**పెయింటింగ్స్ అంటే పిచ్చి:** బ్రూనై రాజుకు పెయింటింగ్స్ అంటే వల్లమాలిన అభిమానం. పారిస్లో పియర్రీ అగస్టే రినోయిర్ వేసిన చిత్రాన్ని ఏకంగా 70 మిలియన్ డాలర్లు వెచ్చించి కొనుగోలు చేశారు.

**1,700 గదుల రాజభవనం:** బ్రూనై సుల్తాన్ ఉండే భవనం పెద్ద కోటను తలపిస్తుంది. దీనిలో 1,700 గదులు ఉంటాయని సౌత్చైనా మార్నింగ్ పోస్టు కథనంలో పేర్కొంది. 257 బాత్రూమ్లు, ఐదు స్విమ్మింగ్ పూల్స్ ఉన్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద రెసిడెన్షియల్ ప్యాలెస్గా దీని పేరిట గిన్నిస్ రికార్డు ఉంది. 1984లోనే దీని నిర్మాణానికి 1.4 బిలియన్ డాలర్లు ఖర్చుచేశారు.

**7,000 లగ్జరీ కార్లు:** సుల్తాన్ ప్యాలెస్లో 100 గ్యారేజీలు ఉన్నాయి. వీటిల్లో దాదాపు 7,000 లగ్జరీ కార్లు కొలువుదీరి ఉన్నాయి. వీటివిలువ 5 బిలియన్ డాలర్లకు పైనే. వాటిల్లో ప్రపంచంలో మరెవరి వద్ద లేనంతగా.. 600 రోల్స్రాయిస్ కార్లతో అరుదైన రికార్డు సృష్టించారు. 450 ఫెరారీ, 380 బెంట్లీ కార్లు కూడా ఆయన కలెక్షన్లో ఉన్నాయి. జాగ్వార్, పోర్ష్, లంబోర్గిని, బీఎండబ్ల్యూ వంటి వాహనాలున్నాయి. వీటిల్లో బంగారం పూత పూసిన రోల్స్ రాయిస్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. ప్రపంచంలో ఉన్న ఏడు ఫెరారీ 456 జీటీ వెన్నీలో ఒకటి సుల్తాన్ వద్ద ఉంది.

# హర్యానాలో ఆప్, కాంగ్రెస్ పొత్తుపై సందిగ్ధత

● ఆప్ మంత్రి సంజయ్ సింగ్ షాకింగ్ కామెంట్స్ ● తుది నిర్ణయం బాధ్యత కేజ్రీవాల్ పైనే ● హర్యానా అసెంబ్లీలో మొత్తం 90 సీట్లు ● 20 సీట్లు అడుగుతున్న ఆప్



చండీగఢ్: హర్యానా రాష్ట్రంలో త్వరలోనే అసెంబ్లీ ఎనికలు జరగనున్న నేపథ్యంలో.. కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో వివిధ పార్టీలు తమ అభ్యర్థులను సైతం ప్రకటించేస్తున్నారు. కానీ ఇండియా కూటమిలో మాత్రం సందిగ్ధత నెలకొంది
. కాంగ్రెస్ పార్టీ, ఆమ్ ఆద్మీ పార్టీల మధ్య సీట్ల పంచాయతీ ఇంకా తెగకపోవడంతో.. అయోమయం నెలకొంది. దీంతో ఈ పార్టీల మధ్య పొత్తు ఉంటుందా? లేదా? అనే సందిగ్ధత నెలకొంది. హర్యానా రాష్ట్రంలో మొత్తం 90 అసెంబ్లీ సీట్లుంటే.. దీంట్లో ఆప్ 20 సీట్లను ఆశిస్తోంది. అయితే కాంగ్రెస్ పార్టీ, ఆప్ కు అన్ని సీట్లు ఇచ్చేందుకు ససేమిరా అంటోంది. దీంతో ఈ రెండు పార్టీల మధ్య పొత్తు ఉంటుందా? ఉండదా? అనే ఉత్కంఠ నెలకొంది. ఈ సీట్ల పంపకం గురించి మంగళవారం జరిగిన కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ(సీఈసీ) సమావేశంలో ప్రస్తావన వచ్చింది.
ఈ సమావేశంలో ఆప్ పోటీ చేసే స్థానాల జాబితాను, కాంగ్రెస్ ఇవ్వాలని కోరినట్లు సమాచారం. అయితే ఈ జాబితా అందితే గానీ ఆప్ కు ఎన్ని సీట్లు కేటాయించాలి అనే దానిపై స్పష్టత వస్తుంది.
ఇదిలా ఉండగా హర్యానాలో ఆప్ తో పొత్తుకు మాత్రం రాహుల్ గాంధీ సుముంఖంగానే ఉన్నట్లు తెలుస్తోంది. ఆప్ కు 20 సీట్లు కాకుండా.. కొన్ని సీట్లు తగ్గించి ఇచ్చేలా ఆప్ నేతలతో కాంగ్రెస్ మంతనాలు జరుపుతోంది. అయితే ఇరుపార్టీలు హర్యానాలో బీజేపీని ఓడించడమే లక్ష్యంగా పావులు కదుపుతున్నాయి.

# నేను తప్పు చేయను... ఎవరికీ భయపడను



● ముడా స్కాంలో తప్పుడు వదంతులు సృష్టిస్తున్నారు ● ప్రతిపక్షాలపై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ఆగ్రహం ● ట్రయల్ కోర్టు విచారణపై సెప్టెంబర్ 9 వరకు హైకోర్టు స్టే ● సీఎం సిద్ధరామయ్య భార్య పేరిట ఉన్న భూముల సేకరణపై ఆరోపణలు

బెంగళూరు: కర్ణాటక రాజకీయాల్లో మైసూరు నగరాభివృద్ధి సంస్థ (ముడా) కుంభకోణం కలకలం సృష్టిస్తోంది. ఈ వ్యవహారంలో తనను విచారించేందుకు గవర్నర్ థావర్చంద్ గెహ్లాట్ అనుమతి మంజూరు చేయడంతో తాను ఆందోళన చెందుతున్నానంటూ ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మండిపడ్డారు. తాను ఎటువంటి తప్పు చేయనప్పుడు ఎందుకు భయపడాలని ప్రశ్నించారు. "వారు (ప్రతిపక్షాలు) అబద్ధాలు సృష్టించారు. ఇప్పుడు వాటిని నిజమని రుజువు చేయలేక ఆందోళన చెందుతున్నారు. నేను ఎప్పుడూ అసత్యం పలకలేదు,
ఏ తప్పు చేయలేదు. కాబట్టి భయపడాల్సిన అవసరం నాకు లేదు" అని సీఎం పేర్కొన్నారు. ముడా కేసులో ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపై ట్రయల్ కోర్టు విచారణపై మధ్యంతర స్టేను కర్ణాటక హైకోర్టు సోమవారం సెప్టెంబర్ 9 వరకు పొడిగించింది. ఈ కేసులో గవర్నర్ ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ సిద్ధరామయ్య వేసిన పిటిషన్పై విచారణను కోర్టు వారం రోజుల పాటు వాయిదా వేసింది. సీఎం సిద్ధరామయ్య భార్య పార్వతమ్మ పేరిట మైసూరు ప్రాంతంలో ఉన్న భూములను గతంలో అభివృద్ధి పనుల కోసం ముడా సేకరించింది. పరిహారంగా ఆమెకు మైసూరు- విజయనగరలో స్థలాలు కేటాయించింది. సీఎం మౌఖిక ఆదేశాలతో ముడా అధికారులు ఆమెకు ఖరీదైన ప్రాంతంలో విలువైన స్థలాలు కట్టబెట్టారని విపక్ష భాజపా, జేడీఎస్ ఆరోపిస్తున్నాయి. ఇవే ఆరోపణలతో ముగ్గురు సామాజిక కార్యకర్తలు ఎస్పీ ప్రదీప్కుమార్, టీజే అబ్రహం, స్నేహమయి కృష్ణ తదితరులు గవర్నర్కు ఫిర్యాదు చేశారు.
ఈ వ్యవహారంలో ఎందుకు విచారణకు ఆదేశించకూడదో తెలపాలని గతంలో సీఎంకు గవర్నర్ షోకాజ్ నోటీసులు ఇచ్చారు. గవర్నర్ ఉత్తర్వుల చట్టబద్ధతను సవాల్ చేస్తూ సిద్ధరామయ్య ఆగస్టులో హైకోర్టును ఆశ్రయించారు. తాను ముఖ్యమంత్రి కావాలనే ఆకాంక్షను వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ సీనియర్ ఎమ్మెల్యే, పరిపాలనా సంస్కరణల కమిషన్ ఛైర్పర్సన్ ఆర్వీ దేశ్పాండే ఆదివారం చేసిన వ్యాఖ్యలపై సిద్ధరామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరు సీఎం అవ్వాలనేది శాసనసభ్యులు, హైకమాండ్ నిర్ణయిస్తారని పేర్కొన్నారు. ముడా కేసులో ఆరోపణల నేపథ్యంలో కర్ణాటక అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ ఆఫీసర్ జిటి దినేష్ కుమార్పై సస్పెన్షన్ విధించి, మరో అధికారిపై చర్యలు తీసుకోకపోవడంపై సీఎం మాట్లాడుతూ విచారణ కమిషన్ పేర్కొన్న ఆధారాలతో తప్పు ఎవరు చేస్తే వారిపైనే చర్యలు తీసుకుంటామన్నారు.

# తోడేళ్లు కనిపిస్తే కాల్చేయండి..

● షూట్ ఎట్ సైట్' ఆదేశాలు జారీ చేసిన యూపీ ప్రభుత్వం ● ప్రజలపై దాడి చేసి చంపేస్తుండడంతో స్పందించిన సీఎం యోగి ● తోడేళ్లను పట్టుకునేందుకు కొనసాగుతున్న'ఆపరేషన్ బేడియా' ● తోడేళ్ల దాడుల్లో ఇప్పటి వరకు 10 మంది మంది మృతి.. 30 మందికిపైగా గాయాలు



లక్నో: ఉత్తరప్రదేశ్ లోని బహరాయిచ్ జిల్లాను తోడేళ్ల గుంపు వణికిస్తోంది. గత కొన్ని నెలలుగా మహసి ప్రాంతంలోని ఈ జీవాల వరుస దాడుల్లో పలువురు ప్రాణాలు కోల్పోయారు. దీంతో వీటిని పట్టుకోవడం కోసం అధికారులు 'ఆపరేషన్ భేడియా' చేపట్టినా.. దాడులు మాత్రం ఆగట్లేదు. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. తోడేళ్లు కన్పిస్తే కాల్చేయాలని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. మొత్తం ఆరు తోడేళ్లతో కూడిన గుంపు సంచరిస్తోందని గుర్తించిన అటవీశాఖ అధికారులు.. 'ఆపరేషన్ భేడియా'లో భాగంగా ఇప్పటివరకు నాలుగింటిని పట్టుకున్నారు. మిగతా రెండింటిని బంధించేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నా అవి మాత్రం చిక్కట్లేదు. మరోవైపు.. తోడేళ్ల దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. సోమవారం రాత్రి కూడా ఓ ఐదేళ్ల పాపపై దాడి చేసి గాయపర్చింది. ఇప్పటివరకు తోడేళ్ల దాడుల్లో 10 మంది మరణించగా.. దాదాపు 30 మందికిపైగా గాయపడ్డారు. మృతుల్లో తొమ్మిది మంది చిన్నారులే కావడం గమనార్హం.

ఒంటరి తోడేలు.. అదును చూసి దాడి..?

ఈ క్రమంలోనే తాజాగా సీఎం యోగి ఆదిత్యనాథ్ అధికారులతో ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో 'అపరేషన్ భేడియా'పై అధికారులు సీఎంకు వివరణ ఇచ్చారు. తోడేళ్లు ఎప్పటికప్పుడు తమ స్థావరాలను మార్చుతుండటంతో పట్టుకోవడం సవాల్గా మారుతోందని వివరించారు. అనంతరం అటవీశాఖ అధికారులకు ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. తోడేళ్లను పట్టుకోవడం అసాధ్యమైన తరుణంలో వాటిని కాల్చేయాలని ఆదేశించారు. అయితే, అది చివరి అవకాశంగా మాత్రమే పరిగణించాలని పేర్కొన్నట్లు సదరు కథనాలు వెల్లడించాయి. ఈ సందర్భంగా బహరాయిచ్ జిల్లా కలెక్టర్ రాణి మాట్లాడుతూ.. "ప్రతి నాలుగైదు రోజులకొకసారి తోడేళ్లు కొత్త గ్రామంపై దాడి చేస్తున్నాయి. దీంతో వాటి దాడులను అంచనా వేయడం సవాలుగా మారుతోంది. పరిస్థితిపై ఇప్పటికే ప్రజలకు సమాచారమిచ్చాం. రాత్రివేళల్లో తలుపులన్నీ మూసివేసి ఇంట్లోనే నిద్రపోవాలని సూచించాం. డ్రోన్లతో తోడేళ్ల కదలికలను తెలుసుకుంటున్నాం" అని వివరించారు. ఈ జీవాలను పట్టుకునేందుకు అధికారులు వినూత్న ప్రయత్నాలు చేస్తున్న సంగతి తెలిసిందే. రంగురంగుల బొమ్మలకు చిన్నారుల దుస్తులు వేసి.. వాటిని పిల్లల మూత్రంతో తడిపి తోడేళ్లు ఉండే గుహలు, నదీ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నారు. మనిషి వాసనలా భ్రమింపజేసి వాటిని ఉచ్చులోకి లాగేందుకు ప్రయత్నిస్తున్నారు.

# ట్రంప్ ప్రభుత్వంలో మస్క్‌కు కీలక పదవి

● తాను సిద్ధంగా ఉన్నట్లు ఎక్స్ వేదికగా మస్క్ ప్రకటన
● ఆ బాధ్యతల్లో ప్రసంగిస్తున్నట్లు ఓ చిత్రాన్ని పోస్ట్ చేసిన మస్క్



వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారం వేళ.. మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ నుంచి పూర్తి మద్దతు దక్కుతోంది. అదే సమయంలో తాను అధికారంలోకి వస్తే తన ప్రభుత్వంలో ఈ బిలియనీర్కు సముచిత స్థానం ఇస్తానని ట్రంప్ అంటున్నారు. ఇప్పటికే క్యాబినెట్లో చోటు కల్పిస్తానని, అలాకాకపోతే సలహాదారుడిగానైనా నియమిస్తానని చెప్పిన సంగతి తెలిసిందే. తాజాగా మరోసారి అదే అంశం ప్రస్తావనకొచ్చింది. మస్క్ కోసం ట్రంప్ ఒక పదవిని ఫైనలైజ్ చేశారని వార్తలు వచ్చాయి. వాటిపై సీఈఓ కూడా స్పందించారు. ఫెడరల్ ఏజెన్సీల్లో ఆడిటింగ్ నిర్వహించేందుకు మస్క్తో సహా ఉన్నతస్థాయి వ్యాపార నిపుణులను చేర్చుకోవాలని ట్రంప్ యోచిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వ పెట్టుబడులను క్రమబద్ధీకరించి, వృథాను అరికట్టేలా వారి సేవలను వినియోగించు కోవాలను కుంటున్నట్లు తెలుస్తోంది. ఈ పదవిపై మస్క్ ఆసక్తి ప్రదర్శించారు. "నేనిక వేచిచూడలేను. ప్రభుత్వంలో అనవసరమైన వృథా, నియంత్రణలు ఉన్నాయి. అవన్నీ పోవాలి" అని ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్నకు మస్క్ తన మద్దతు ప్రకటించిన విషయం తెలిసిందే. ఆయనపై జరిగిన హత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండించారు. జేడీ వాన్స్ను ఉపాధ్యక్ష అభ్యర్థిగా ఎంపిక చేయడాన్నీ ప్రశంసించారు. ఇటీవల వీరిద్దరి మధ్య సంబంధాలు బలపడుతున్నాయి. ఈ మధ్యే ఇరువురూ ఎక్స్లో ఇంటర్వ్యూ తరహాలో వివిధ అంశాలపై చర్చించుకున్న విషయం తెలిసిందే. మస్క్కు కీలక పదవి ఇస్తానని ట్రంప్ పలుమార్లు వెల్లడించిన సంగతి తెలిసిందే. విద్యుత్ వాహనాలపై ఇస్తోన్న 7,500 డాలర్ల ట్యాక్స్ క్రెడిట్ను రద్దు చేసే అంశాన్ని పరిశీలిస్తానని పేర్కొన్నారు. ట్యాక్స్ క్రెడిట్లు, పన్ను ప్రోత్సాహకాలు సాధారణంగా ఆర్థిక వ్యవస్థకు మేలు చేకూర్చే అంశాలు కావని అభిప్రాయపడ్డారు. తనను క్యాబినెట్లోకి తీసుకుంటానన్న ట్రంప్ ప్రతిపాదనపై గతంలో ఎలాన్ మస్క్ సానుకూలంగా స్పందించారు. 'డిపార్ట్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ'కి నేతృత్వం వహించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఆ బాధ్యతల్లో ప్రసంగిస్తున్నట్లుగా ఉన్న ఓ చిత్రాన్ని కూడా పోస్ట్ చేశారు.

# ఉక్రెయిన్ పై మళ్లీ విరుచుకుపడ్డ రష్యా

●వందలాది క్షిపణులతో భీకర దాడి



కీవ్: ఉక్రెయిన్ పై రష్యా భీకర దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా పోల్టావాలోని ఓ విద్యా కేంద్రంపై రష్యా రెండు బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించింది. ఈ ఘటనలో 41 మంది మృతి చెందగా.. మరో 180మంది గాయపడినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. వీరిలో కొందరు శిథిలాల కింద చిక్కుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ స్పందించారు. తనకు వచ్చిన ప్రాథమిక నివేదికల ప్రకారం రెండు బాలిస్టిక్ క్షిపణులతో రష్యా దాడి చేసినట్లు తెలిపారు. పోల్టావాలోని ఓ విద్యా సంస్థ, సమీపంలోని ఆస్పత్రిని లక్ష్యంగా చేసుకున్నారని.. ఈ దాడిలో టెలీకమ్యూనికేషన్ ఇన్స్టిట్యూట్ భవనం సైతం పాక్షికంగా ధ్వంసమైందని 'ఎక్స్'లో పేర్కొన్నారు. శిథిలాల కింద అనేకమంది చిక్కుకోగా.. పలువురిని రక్షించినట్లు తెలిపారు. కానీ ఈ ఘటనలో 180మందికి గాయాలయ్యాయని.. అనేకమంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం 41మంది మృతిచెందినట్లు జెలెన్స్కీ వెల్లడించారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానన్నారు.

**రష్యా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు!:** ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తునకు ఆదేశించినట్లు జెలెన్స్కీ తెలిపారు. ఈ దాడులు జరిగిన వెంటనే సహాయక చర్యల్లో పాల్గొని బాధితుల ప్రాణాలు రక్షించిన వారందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు చెప్పారు. ఈ దాడులకు రష్యా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ అరాచకాన్ని ఆపగలిగే శక్తిఉన్న ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ ఓ విజ్ఞప్తి చేశారు. ఉక్రెయిన్కు గగనతల రక్షణ వ్యవస్థలు, క్షిపణులు అవసరమని కోరారు. దీర్ఘశ్రేణి క్షిపణులే తమను రష్యా బీభత్సం నుంచి రక్షించగలవన్నారు. అందువల్ల అవి ఇప్పుడే అవసరం తప్ప తర్వాత కాదని తెలిపారు. ఆలస్యం జరుగుతున్న ప్రతిరోజూ ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

# ఛత్తీస్‌ఘఢ్‌లో భారీ ఎన్ కౌంటర్



రాంచీ: ఛత్తీస్గఢ్ బస్తర్ ప్రాంతం మరోసారి కాల్పులతో దద్దరిల్లింది. దంతెవాడ-బీజాపుర్ జిల్లాల సరిహద్దుల్లోని దండకారణ్యంలో భారీ ఎన్కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలతో జరిగిన కాల్పుల్లో 9 మంది మావోయిస్టులు మృతిచెందినట్లు పోలీసులు వెల్లడించారు. నిఘా వర్గాల సమాచారం మేరకు ఈ ప్రాంతంలో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, సీఆర్పీఎఫ్ బలగాలు సంయుక్త ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతాబలగాలను చూసిన మావోయిస్టులు వారిపై కాల్పులు జరిపారు. దీంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులు చేపట్టాయి. ఉదయం 10.30 గంటలకు మొదలైన ఎన్కౌంటర్ ఇంకా కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు. ఇప్పటివరకు 9 మంది మావోయిస్టుల మృతదేహాలు లభ్యమైనట్లు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలంలో పెద్ద ఎత్తున ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఆగస్టు 29న నారాయణపుర్ జిల్లా అబూజ్మాడ్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు-మావోయిస్టు దళాల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఇందులో ముగ్గురు మహిళా మావోయిస్టులు మృతి చెందారు. తాజా ఘటనతో కలిపి ఛత్తీస్గఢ్లో ఈ ఏడాది ఇప్పటివరకు జరిగిన ఎదురుకాల్పుల ఘటనల్లో 154 మంది మావోయిస్టులు మరణించారని పోలీసులు వెల్లడించారు.

# దేశ వ్యాప్తంగా 27 స్కూళ్ల లో సీబీఎస్ఈ తనిఖీలు




ఢిల్లీ: సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) బోర్డు పలు స్కూళ్లలో ఆకస్మిక తనిఖీలు చేపట్టింది.నకిలీ స్కూళ్లే లక్ష్యంగా ఈ చర్యలను ప్రారంభించింది. ఇందులో భాగంగా దేశ రాజధాని ప్రాంతం దిల్లీతో పాటు రాజస్థాన్లో మొత్తం 27 పాఠశాలల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టినట్లు బోర్డు కార్యదర్శి వెల్లడించారు. ఆరు నెలల క్రితం డమ్మీ విద్యార్థులు, అనర్హత కలిగిన అభ్యర్థులతో నడుపుతున్న 20 పాఠశాలల గుర్తింపును రద్దు చేసిన నేపథ్యంలో ఈ తనిఖీలు కీలక ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అనుబంధ పాఠశాలలన్నీ తమ నిబంధనలకు కట్టుబడి ఉండేలా చూసేందుకు చేస్తోన్న ప్రయత్నాల్లో భాగంగా ఈ తనిఖీలు చేపట్టింది.
"ఈ తనిఖీల్లో మొత్తం 27 బృందాలు పాల్గొన్నాయి. ఒక్కో బృందంలో సీబీఎస్ఈ ఆఫీసర్తో పాటు సీబీఎస్ఈ అనుబంధ పాఠశాలకు చెందిన ప్రిన్సిపల్ ఉన్నారు. ఈ బృందాలు ఏకకాలంలో తనిఖీలు చేపట్టాయి. ఎంపిక చేసిన పాఠశాలల్లో కచ్చితమైన ప్రణాళికతో ఈ తనిఖీలు చేపట్టాం" అని సీబీఎస్ఈ కార్యదర్శి హిమాన్షు గుప్తా తెలిపారు. ఈ తనిఖీల్లో గుర్తించిన అంశాలపై సమీక్షిస్తామని, నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. తమ అనుబంధ పాఠశాలలన్నీ బోర్డు ఆశించిన నాణ్యతా ప్రమాణాలను పాటించేలా చూసేందుకు ఇలాంటి ఆకస్మిక తనిఖీలు కొనసాగిస్తామన్నారు.

# ఆస్తి, ప్రాణ నష్టం వివరాలను ఈ వారాంతంలోగా ఇవ్వండి

● అధికారులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశాలు

హైదరాబాద్ : రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన ఆస్తి, ప్రాణ నష్టం వివరాలను ఈ వారాంతంలోగా సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టం అంచనా వేయడంపై సచివాలయంలో వివిధ శాఖల కార్యదర్శులు, హెచ్ఓడీలతో సీఎస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటికీ అనేక జిల్లాల్లో వరదలు, వానలు తగ్గుముఖం పట్టలేదని సీఎస్ పేర్కొన్నారు. జరిగిన నష్టాన్ని వెంటనే అంచనా వేయడానికి సంబంధిత శాఖల బృఎందాలను క్షేత్ర స్థాయికి పంపి, తగు జీపీఎస్ కోఆర్డినేట్లతో సహా సమర్పించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతీ జిల్లాలో స్టేట్ డిజాస్టర్ మేనేజ్మెంట్ బృఎందాలను ఏర్పాటు చేయడానికి కావాల్సిన నిధులు, సిబ్బంది, పరికరాల వివరాలు వెంటనే సమర్పించాలన్నారు. ఈ వర్షాలు, వరదల వల్ల ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా వెంటనే తగు చర్యలు చేపట్టాలని సీఎస్ శాంతికుమారి ఆదేశించారు. భారీ వర్షాలు, వరదలు రాష్ట్రాన్ని అతలాకుతలం చేశాయి. పలు జిల్లాల్లో వానలు, వరదలు పెను బీభత్సం సృఎష్టించాయి. ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, ఇతర జిల్లాల్లో వర్షాలు భారీగా కురిశాయి. పలు చెరువులకు గండ్లు పడి, ఆ నీళ్లు వాగుల్లో చేరి వంతెనలు తెగిపోయాయి. పలు చోట్ల రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వందల కిలోమీటర్ల మేర ఆర్అండ్బీ రోడ్లు ధ్వంసమయ్యాయి. కరెంట్ స్తంభాలు కూలడం, వైర్లు తెగిపడడం, విద్యుత్ సబ్స్టేషన్లలోకి నీళ్లు చేరడంతో ట్రాన్స్కోకు కూడా భారీ నష్టం వాటిల్లింది. లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది.



# పథకం ప్రకారమే మాపై దాడి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఖమ్మం ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న మాజీ మంత్రులపై కొంతమంది వ్యక్తులు దాడి చేశారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వాహనంపై రాళ్లతో దాడికి తెగబడ్డారు. ఈ దాడిలో బీఆర్ఎస్ నేతలకు గాయాలు అయ్యాయి. ఈ ఘటనను మాజీ మంత్రులు తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఖమ్మం బీఆర్ఎస్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. రాష్టంలో పాలన బాగోలేగదని మాజీ మంత్రి జగదీష్రెడ్డి వ్యాఖ్యలు చేశారు. ఖమ్మంలో ప్రజలకు న్యాయం చేయడానికి వచ్చామని... ఇది ప్రభుత్వ వైఫల్యం అని బాధితులు చెబుతున్నారన్నారు. ఈరోజు పథకం ప్రకారం తమపై దాడి చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ గుండాలు పోలీసుల ముందే దాడి చేశారన్నారన్నారు. దాడి చేసిన గుండాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంత్రులు నీతులు చెవుతారు. జరిగిన దాడిపై ఖండించండి అని అన్నారు. వరద వచ్చినా మంత్రులు నిద్రలోనే ఉన్నారంటూ విరుచుకుపడ్డారు. ప్రజలు చెపితేనే లేచారన్నారు. ఇక్కడ ప్రజలకు అన్యాయం జరిగిందని నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రజలను ఈ ప్రభుత్వం మోసం చేస్తోందన్నారు. ప్రతిపక్షాలు రావాలని సహాయం చేయాలంటారు. వచ్చిన మాపై దాడి చేస్తారా. మీ వైఫల్యం దాచడానికి ఈ చిల్లర రాజకీయాలు చేస్తున్నారు. మమ్మలను బెదిరించలేరు. ప్రజల చేత మీకు బుద్ధి చెప్పిస్తాం. పోలీస్ అధికారులు దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి. బీఆర్ఎస్ కార్యకర్తలు ఇలాంటివి చిల్లర వాటిని పట్టించుకోవద్దు అంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డి సూచించారు.

**ప్రతిపక్షంగా మేము చేయాల్సిన బాధ్యత మాపై ఉంది..**

ఖమ్మం ప్రజలు మూడు రోజులుగా అల్లడుతున్నారు..ప్రతిపక్షంగా మా పని.. మేము చేయాల్సిన బాధ్యత మాపై ఉంది అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. వరద బాధితులకు సహాయం చేయడానికి బీఆర్ఎస్ నాయకులు వచ్చారని తెలిపారు.

వచ్చిన పని వదిలేసి ప్రతిపక్షంపై బురద జల్లుతూ వరద బాధితులను కాంగ్రెస్ నేతలు మరిచారని మండిపడ్డారు. కాంగ్రెస్ గుండాలతో మాపై హత్యాయత్నం చేయించారు. మాపై దాడికి మంత్రులదే బాధ్యత. దాడి కారణమైన వారిపై సిపికి ఫిర్యాదు చేస్తాం. దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి. పోలీసులకు పిర్యాదు చేస్తాం. ఉద్యమం నడిపిన చరిత్ర బీఆర్ఎస్కు ఉంది. మాపై దాడి



జరిగింది చర్యలు తీసుకోవాలి. వరద బాధితులను ఆదుకోవాలి అని డిమాండ్ చేశారు. హరీష్రావు మాట్లాడుతూ.. ఈరోజు ఖమ్మంలో జరిగిన దాడిని డీజీపీ దృఎష్టికి తీసుకెళ్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి బీజేపీతో సంబంధాలు ఉన్నాయి కాబట్టి కేంద్ర సాయం కోసం గట్టిగా నిలదీయలేకపోతున్నారని విమర్శించారు. ఇంత విపత్తు జరిగిన కేంద్రాన్ని రేవంత్ ఎందుకు నిలదీయడం లేదని హరీష్రావు ప్రశ్నించారు.

# ప్రధాని మోడీకి సీఎం రేవంత్ రెడ్డి లేఖ



హైదరాబాద్, తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రధాని నరేంద్ర మోడీకి సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం సాయంత్రం లేఖ రాశారు. తెలంగాణలో సంభవించిన వరదలను జాతీయ విపత్తుగా పరిగణించాలని పేర్కొన్నారు. ఈ కష్టకాలంలో తెలంగాణకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి అండగా నిలవాలని కోరారు. కాగా, ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఫోన్ చేసి వరద పరిస్థితులపై ఆరా తీశారు. రాష్ట్రంలో వర్షాలు వరద పరిస్థితులను, జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. పలు జిల్లాల్లో భారీ వర్షం.. వరదతో వాటిల్లిన నష్టాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని దృఎష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా, ప్రాణ నష్టం జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తక్షణ సహాయక చర్యలను.. తీసుకున్న జాగ్రత్తలను వివరించారు. ఖమ్మం జిల్లాలో ఎక్కువ నష్టం సంభవించిందని ప్రధానికి తెలిపారు.

# నేత శాలువాలను ఉపయోగించండి

● విద్యా శాఖకు మంత్రి పొన్నం సూచనలు



హైదరాబాద్, తెలంగాణ బ్యూరో: రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విద్యా శాఖ అధికారులకు కీలక సూచనలు చేశారు. ఈ నెల 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని అన్ని చోట్లా ఉపాధ్యాయులను సన్మానించే కార్యక్రమాలు ఉంటాయని గుర్తు చేశారు. ఈ సన్మాన కార్యక్రమాల్లో చేనేత రంగంలో ఉత్పత్తి అయిన వస్త్రాలను, శాలువాలను ఉపయోగించాలని సూచించారు. ఇలా చేస్తే నేతన్నలందరికీ ఆర్థికంగా సహకరించినట్టు అవుతుందని వివరించారు. ప్రభుత్వం తరవున విద్యా శాఖ అధికారులకు కోరుతున్నట్టు సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. సెప్టెంబర్ 5వ తేదీన నిర్వహించుకునే టీచర్స్ డే రోజు కార్యక్రమాల్లో సింథటిక్ శాలువాలకు బదులు కాటన్ శాలువాలు వాడండని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. గణేశ్ ఉత్సవాల సందర్భంలోనూ అతిథులు వచ్చినపుడు సింథటిక్ శాలువాలకు బదులు కాటన్ శాలువాలు వాడాలని అందరికీ సూచించారు. అందరం కలిసి చేనేత రంగానికి బాసటగా నిలవాలన్నారు.

**ఆ గ్రామాలను విలీనం చేస్తాం :** జీహెచ్ఎంసీలో 150 డివిజన్ల కన్నా పెరగవని, హైడ్రా పేరుతో మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు జీహెచ్ఎంసీలో కలుస్తాయనేది అవాస్తవమని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఓఆర్ఆర్ గ్రామాలకు దగ్గరగా ఉన్న మున్సిపాలిటీల్లో ఆ గ్రామాలను కలుపుతామని, దీనికి ఆర్డినెన్స్ హైడ్రాతో సంబంధం లేదని స్పష్టం చేశారు. ఇక గురుకులాల గురించి మాట్లాడుతూ.. గురుకులాలకు రూ. 100 కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయని వివరించారు. రెంటెడ్ బిల్డింగ్స్ ఎన్ని ఉన్నాయనేది లెక్క తీస్తున్నామని, త్వరలోనే బకాయిలు విడుదల చేస్తామని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద గురుకులాల బిల్డింగ్స్ చుట్టూ క్లీన్ చేయిస్తామని చెప్పారు. డీపీవో, డీఎంహెచ్ఓ, రెవెన్యూ అధికారులు కమిటీలు ఏర్పడి గురుకులాలను తరుచూ విజిట్చేస్తూ మానిటర్ చేసేలా నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి విద్యార్థి డైనింగ్ టేబుల్ మీద తినాలని, ఫిల్టర్ వాటర్ తాగాలని, బెడ్ మీద పడుకోవాలని, యూనిఫామ్ ధరించాలని, ఇదే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ అనే తేడాలేకుండా అన్ని గురుకులాల్లో అందరికీ అడ్మిషన్లు ఇస్తామని తెలిపారు.

## పారిశ్రామికం నుంచి వ్యవసాయం వరకు..

# రాజధానిలో ఎటు చూసినా ఏఐ..!

● ప్రపంచంలో పెద్ద మార్పును తీసుకొస్తున్న ఏఐ ● 5, 6 తేదీల్లో హైదరాబాద్లో గ్లోబల్ ఎఐ సమ్మిట్ 2024
● ఆరోగ్య భద్రతలో కూడా తోడ్పాటునందించనున్న ఏఐ



హైదరాబాద్ : ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మన ప్రపంచంలో పెద్ద మార్పును తీసుకువస్తోంది. ఇది స్వయంప్రతిపత్త వాహనాల నుంచి వర్చువల్ అసిస్టెంట్ల వరకు ప్రతిదానిలో ఉంటుంది. ఏఐ యొక్క శక్తితో, వ్యాపారాలలో ప్రక్రియలు స్వయంచాలకంగా మారుతున్నాయి. అనుభవాలు మెరుగుపరచబడుతున్నాయి. దీనితో పాటు, పెద్ద డేటాసెట్ల నుంచి కొత్త అవకాశాలను కనుగొనడం కూడా సులభం అవుతుంది. కాగా.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 5, 6 తేదీల్లో హైదరాబాద్లో నిర్వహించనున్న గ్లోబల్ ఎఐ సమ్మిట్2024 ఆ సమూల పరివర్తన సాధక సాంకేతికతలో అతినూతన పోకడలపై వెలుగులు ప్రసరించేందుకు సిద్ధమైంది. ఆరోగ్య భద్రత, జీవశాస్త్రాలు, విద్య, వ్యవసాయం, న్యాయవ్యవస్థ, తయారీ రంగం, పౌర సేవలు ఇత్యాది రంగాలలో ఏఐ ఆధారిత నవీకరణల ప్రగాఢ, విస్తార ప్రభావ ప్రాబల్యాలను అధ్యయనం చేసేందుకు ఈ సమ్మిట్ ఉపయోగకరంగా ఉంటుంది.

**హైదరాబాద్ ఏఐ ఎందుకు కీలకం?**

గ్లోబల్ టెక్నాలజీ కేంద్రంగా మారనున్న హైదరాబాద్ ఏఐ ఆధారిత భవిష్యత్తు కల్పించే అవకాశాలను సమగ్రంగా ఉపయోగించుకునేందుకు సన్నద్ధమవుతోంది. జెనరేటివ్ ఏఐతో కలిసి ఒక కొత్త పారిశ్రామిక విప్లవానికి దారితీస్తున్నాయి. సకల పారిశ్రామిక కార్యకలాపాలలోనూ ఏఐను ఉపయోగించుకోవడమనేది రాను రానూ వుంజుకుంటోంది. భారతదేశ సైబర్ సిటీగా ప్రసిద్ధికెక్కిన హైదరాబాద్ ఏఐ విప్లవాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు అన్ని విధాల సర్వసన్నద్ధంగా ఉంది. నగరంలో సాటిలేని రీతిలో పెరుగుతూ.. ప్రభావదాయకంగా ఉన్న నవీన సాంకేతికతల వ్యవస్థలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ తోడ్పాటుతో ఏఐ విప్లవ వురోగమనానికి సానుకూల పరిస్థితులను సమ్యూఎద్ధంగా సృఎష్టిస్తున్నాయి. హైదరాబాద్ ఒక ఉన్నతస్థాయి విద్యాకేంద్రం. నగరంలోని ఇంజినీరింగ్ కళాశాలలు ఏటా వేలాది ఇంజినీరింగ్ పట్టభద్రులను రూపొందిస్తున్నాయి. ఎఐ విప్లవాన్ని నగరంలోనే కాకుండా విశాల భారతదేశమంతటా ఎఐ విప్లవాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లడంలో ఆ ప్రతిభావంతుల పాత్ర కీలకమైనది.

**రైతులకు ఏఐ వల్ల కలిగే ప్రయోజనాలు..**

తెలంగాణలో సంప్రదాయక వ్యవసాయక సవాళ్లు అధిగమించేందుకు ఏఐని ఫలప్రదంగా వినియోగిస్తున్నారు. పంట సమాచారం, సాగు భూముల పరిస్థితులను విశ్లేషించడం ద్వారా ఏఐ, రైతులకు మార్గదర్శకత్వాన్ని అందిస్తూ దిగుబడులు పెరిగేందుకు దోహదపడుతోంది. ఏఐని ఉపయోగించుకున్న రైతులుకు దిగుబడి పెరిగిందని గణాంకాలు చెబుతున్నాయి. ఎకరాకు సగటున 21 శాతం అధిక దిగుబడి సిద్ధించింది. పంటల సాగులో క్రిమిసంహారక మందుల వినియోగం 9 శాతం, ఎరువుల వాడకం 5 శాతం తగ్గింది. దిగుబడుల విక్రయ ధరలు మాత్రం 8 శాతం పెరిగాయి.

**ట్రాఫిక్ నియంత్రణపై ఏఐ..**

రద్దీగా హైదరాబాద్ సహా ప్రపంచ వ్యాప్తంగా అనేక నగరాలలోనూ రోడ్లపై వాహనాల రాకపోకకలను సులబతరం చేసేందుకు ఏఐ సాయపడుతోంది. ఏఐ శక్తిదాయక వ్యవస్థలు వాహనాల రాకపోకలకు సంబంధించి సమాచారాన్ని సరైన సమయం(రియల్ టైమ్)లో విశ్లేషిస్తూ.. ట్రాఫిక్ లైట్లను నియంత్రిస్తున్నాయి. దీంతో ట్రాఫిక్ రద్దీని కూడళ్లలో 30 శాతం మేరకు తగ్గించగలిగారు. కాలుష్యకారక ఉద్గారాలను 10 శాతం మేరకు తగ్గినట్లు సమాచారం.

**అంటువ్యాధుల విజృంభణ**

ఏఐ ఆరోగ్య భద్రతలో కూడా తోడ్పాటునందిస్తోంది. అంటువ్యాధుల విజృఎంభణను ముందస్తుగా మదింపు వేయడం, నిధులు అధికంగా, అత్యవసరమైన వ్యాధి నిరోధక కార్యకలాపాలకు కేటాయింపులు చేయడంలో సహాయపడుతోంది. కొవిడ్ మహమ్మారి కాలంలో ఆ అనారోగ్య హానికి గురయ్యేందుకు ఎక్కువ అవకాశమున్న ప్రజా సమూహాలను గుర్తించేందుకు ప్రెడిక్టివ్ ఎనలిటిక్స్ను ఉయోగించారు. ఇది మంచి ఫలితాలను అందించింది. ఏఐ ఆధారిత ఆరోగ్య భద్రతా పద్ధతులు మారుమూల గ్రామాల ప్రజలకు సైతం అత్యవసర వైద్య సలహాలు సత్వరమే, సుగమంగా సమకూరేందుకు సహాయపడుతున్నాయి.

**విద్యావ్యవస్థలోనూ ఏఐ పాత్ర..**

ప్రభుత్వంలోని లోటుపాట్లను గుర్తించేందుకు ఏఐ ముఖ్యప్రాత్ర పోషిస్తుందనే చెప్పాలి. ప్రభుత్వాల పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించేందుకు ఏఐ ఆధారిత సాధనాలు దోహదపడుతున్నాయి. భారీ పరిమాణంలో ఉన్న సమాచారాన్ని విద్యుత్ వేగంతో మదించి, ప్రభుత్వ వ్యయాలలో అవకతవకలను కనుగొంటుంది. వనరులను మరింత వివేకవంతంగా వినియోగించేందుకు ఏఐ ఉపయోగపడుతోంది. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా ఏఐని ఉపయోగించి.. అభ్యసన అనుభవాలను సమున్నతం చేసేందుకు కూడా ఏఐని వాడుతున్నాయి. ఏఐ ఆధారిత విద్యా వేదికలు వైయక్తిక అభ్యసన శైలిని మదింపు చేసి, అందుకు అనుగుణంగా పాఠ్యాంశాలను మారుస్తుంది. ప్రతి విద్యార్థికి వైయక్తికమైన విద్యాబోధన చేయడంలో విశేష పాత్ర పోషిస్తుంది.

**పారిశ్రామిక రంగంలో మోసాల కట్టడిని ఏఐ చేయూత..**

పారిశ్రామిక రంగంలో వివిధ సంస్థలు తమ యూనిక్ డేటా నుంచి గరిష్ఠ ప్రయోజనం పొందేందుకు, సమస్త వేల్యూ చైన్స్ (ముడిపదార్థాల సేకరణ, ఉత్పత్తి వినియోగం, త్యజించడం, రీసైక్లింగ్ ప్రక్రియతో సహా ఒక ఉత్పత్తి సంపూర్ణ జీవితచక్రాన్ని ఉద్దేశించిన భావన)ను తిరిగి ఊహించేందుకు, తమ సిబ్బంది, యంత్రాల పనితీరును విస్తారంగా మెరుగుపరచుకునేందుకు, కొత్త కల్పనలను ప్రోత్సహించేందుకు ఏఐ విశేషంగా తోడ్పడుతోంది. బ్యాంకింగ్, ఫైనాన్సియల్ సర్వీసెస్, బీమా రంగంలో అపార సమాచారాన్ని దూరదృఎష్టితో కూడిన నిర్ణయాలు తీసుకునేందుకు ఏఐ సహాయపడుతోంది. తద్వారా ముందస్తు అంచనా సామర్థ్యాన్ని మెరుగుపరిచి వాస్తవ సమయంలో మోసాలు, అక్రమాలను గుర్తించి నిరోధించడం సాధ్యమవుతోంది.

# భారీ వర్షాల కారణంగా ఆర్టీసీ బస్సులు రద్దు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలుగు రాష్ట్రాల్లో వానలు దంచికొడుతున్నాయి. ఈ క్రమంలో ఆర్టీసీ బస్సులను రద్దు చేయాలని అధికారులు నిర్ణయించారు. నిన్న రాత్ర వరకు 877 బస్సులను తెలంగాణ ఆర్టీసీ రద్దు చేసింది. ఉదయం నుంచి 570 బస్సులను రద్దు చేశారు. ముఖ్యంగా ఖమ్మం, విజయవాడ , మహబూబ్బాద్ వైపుగా వెళ్ళే రోడ్లన్నీ జలమయం అవ్వడంతో బస్సు రూట్లను పూర్తిగా బంద్ చేశారు. వరద ఉధృఎతి తగ్గిన తర్వాత మళ్ళీ బస్సులను నడువుతామని ఆర్టీసీ అధికారులు అంటున్నారు.హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్లే బస్సులను గుంటూరు మీదుగా దారిమళ్లించారు.ఖమ్మం జిల్లాకు యధావిధిగా బస్సులను ఆర్టీసీ నడువుతోంది. మరోవైపు కూడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని ఐఎండీ ప్రకటించింది. బంగాళాఖాతంలో అల్పపీడనంతో దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. రేపు కూడా మహారాష్ట్రలోని విదర్భలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ హెచ్చరించింది. ఈ క్రమంలోనే విదర్భకు ఐఎండీ రెడ్ అలర్ట్ జారీ చేసింది. వెస్ట్ మధ్యప్రదేశ్, మరాఠవాడ, తెలంగాణ, గుజరాత్ అస్సాం మేఘాలయలో భారీ వర్షాలు కురవనున్నాయని తెలిపింది. వెస్ట్ మధ్యప్రదేశ్, మరాఠవాడ, తెలంగాణ , గుజరాత్, అస్సాం, మేఘాలయకు ఐఎండీ ఆరంజ్ అలర్ట్ జారీ చేసింది. అటు రెండు తెలుగు రాష్ట్రాలు వర్షాలకు అతలాకుతలం అవవుతున్నాయి. జనజీవనం స్తంభించింది. కాలనీలకు కాలనీలే వరద నీటిలో చిక్కుకుపోతున్నాయి. తెలంగాణలోని ఖమ్మం జిల్లా, నిజామాబాద్ తదితర జిల్లాల్లో పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. నదులు, ఏరులు, వాగులన్నీ పొంగి పొర్లుతున్నాయి. దీంతో ఏ క్షణం ఏం జరుగుతుందో తెలియక జనం బిక్కు బిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావడం లేదు. కొన్ని ప్రాంతాల వాసులు పూర్తిగా వునరావాస కేంద్రాలకు చేరారు. సమయానికి ఆహారం, నీరు, నిద్ర అన్నీ కరువై అలమటిస్తున్నారు.

# వర్ష బీభత్సం.. అంతా ఆగమాగం



హదరాబాద్, తెలంగాణ బ్యూరో: బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు పాలకవీడు మండలంలోని వాగులు వంకలు పొంగిపొర్లడంతో అంతా ఆగమాగం అయింది. రహదారుల ధ్వంసమై విద్యుత్ స్తంభాలు నెలకొరిగాయి. ట్రాన్స్ఫార్మర్లు నీట మునగడం తో పాటు విద్యుత్ సరఫరా కు అంతరాయం ఏర్పడింది. అకాల వర్షంతో పలు గ్రామాల్లో పంటలు నీట మునగడంతో అపార నష్టం వాటిల్లినట్టు పలువురు రైతులు ఆవేదన వ్యక్తం వ్యక్తం చేశారు. ముఖ్యంగా హుజూర్నగర్ మండలంలోని బూరుగడ్డ –గోపాలవురం చెరువులు కట్టలు తెగిపోవడంతో ఆ వరద వేములేరు వాగులో ప్రవహించడంతో దాని ఉధృఎతి పెరిగి ఆ వాగు పక్కన ఉన్న ఇరువైవులా పంట పొలాలు పూర్తిగా నీటిలో మునిగిపోయి ఇసుక మేటలు వేసి రాళ్లతో పూర్తిగా దెబ్బతిన్నాయి. ఆ వాగుపక్కనే వేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్, విద్యుత్ మోటార్లు, విద్యుత్తు లైన్లు పూర్తిగా ధంసమయ్యాయి. మండల వ్యాప్తంగా 50 విద్యుత్ స్తంభాలు పడిపోగా, 10 విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్లు నీట మునిగినట్లు, ఐదు కిలోమీటర్ల మేర విద్యుత్ తీగలు ధ్వంసం అయినట్లు తెలిసింది. దాంతో సుమారు 50 లక్షల రూపాయల నష్టం జరిగినట్లు ట్రాన్స్ కో ఏఈ నరసింహ నాయక్ తెలిపారు. అలాగే వేములేరు వాగు పై వేసిన బ్రిడ్జి పూర్తిగా దెబ్బతీయడంతో మఠంపల్లి నుండి జాన్ పహాడ్ మీదుగా దామరచర్లకు వెళ్లే వాహనాల రాకపోకలు నిలిపివేశారు. వేములేరు వాగుపక్కన ఉన్న మీగడం పహాడ్ తండా శ్మశాన వాటిక పూర్తిగా దెబ్బతిన్నది. మండలంలోని శూన్య పహాడ్ బ్రిడ్జి వద్ద చెక్ డ్యాం నుండి వరద నీరు ఉధృఎతంగా ప్రవహిస్తుంది. వరద తాకిడికి చేపలు రావడంతో జాలర్లు చేపల వేట చేస్తున్నారు. అలాగే రాఘవవురం ప్రకృఎతి వనం కూడా వేములేరు వాగు పక్కనే ఉండడంతో నీటి తాకిడికి కొట్టుకుపోయింది. మహంకాళి గూడెం వద్ద కృఎష్ణా నది వుష్కరఘాటు నీటిలోనే మునిగి ఉంది.

# మాజీ ఎంపీ నామ కంపెనీపై ఈడి కేసు

● రాంచీ ఎక్స్ప్రెస్ వేస్ ప్రాజెక్ట్ కేసులో ఈడీ ఛార్జిషీటు దాఖలు
● పరిగణలోకి తీసుకున్న కోర్ట్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాంచీ ఎక్స్ప్రెస్ వేస్ లిమిటెడ్ మధుకాన్ ప్రాజెక్టు కేసులో ఈడీ చార్జిషీటు దాఖలు చేసింది. పీఎంఎల్ఏ యాక్ట్ 2002 ప్రకారం ఈడీ ఛార్జీషీట్ దాఖలు చేసింది. రాంచీ ఎక్స్ప్రెస్ వేస్ లిమిటెడ్, దాని డైరెక్టర్లపై సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ దర్యాప్తు చేస్తోంది. రాచీ–రార్గావ్–జమ్షెడ్పూర్ సెక్షన్లో ఎన్హెచ్–33కి సంబంధించిన 4–లేనింగ్ ప్రాజెక్టు మధుకాన్ కంపెనీ బ్యాంక్ నుంచి రుణం తీసుకుంది. పూర్తి రుణ మొత్తాన్ని పొందినప్పటికీ ప్రాజెక్టు మాత్రం మధుకాన్ గ్రూప్ పూర్తి చేయలేకపోయిందని ఎఫ్ఐఆర్లో సీబీఐ పేర్కొంది. కాగా కంపెనీ కాంట్రాక్ట్ రద్దైంది. ఇక జార్ఖండ్ హైకోర్టు ఆదేశాల ఆధారంగా సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. కాగా కెనరా బ్యాంక్ నుంచి మధుకాన్ కంపెనీ రూ.1030 కోట్లు రుణం తీసుకుంది. మధుకాన్ గ్రూప్ తీసుకున్న రుణాలను ఇతర కంపెనీలకు తరలించారని ఈడీ పేర్కొంది. ఇతర పనులలో ఉపయోగించడం కోసం దాని అనుబంధ సంస్థలకు మళ్లించారని పేర్కొంది. షెల్ కంపెనీలకు నగదు బదిలీ చేసి మోసానికి పాల్పడ్డారని ఈడీ వివరించింది. మనీలాండరింగ్ కేసులో మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావుకు సంబంధించిన కంపెనీ మధుకాన్ ప్రాజెక్ట్సు ఈడీ దాఖలు చేసిన చార్జిషీట్ను కోర్టు పరిగణనలోకి తీసుకుంది. రాంచీ ఎక్స్ప్రెస్ లిమిటెడ్, మధుకాన్ ప్రాజెక్ట్సు గతంలో సీబీఐ చార్జిషీట్ దాఖలు చేసింది. రాంచీ–జంషెడ్పూర్ మధ్య 4వ లైన్ హైవే నిర్మాణానికి రూ.1030 కోట్లు కంపెనీ రుణం తీసుకుంది. తీసుకున్న రుణాన్ని ఇతర సెల్ కంపెనీలకు మళ్లించింది. రూ.365.78 కోట్ల మొత్తాన్ని మళ్లించినట్టు గుర్తించామని మనీల్యాండరింగ్ కేసులో ఈడీ పేర్కొంది. గతంలో మధుకాన్ కంపెనీలపై ఈడీ సోదాలు నిర్వహించింది. రూ.34 లక్షల నగదుతో పాటు 105 ప్రాపర్టీలను అటాచ్ చేసింది. మధుకాన్ కంపెనీకి చెందిన రూ.96.21 కోట్లను ఈడీ జప్తు చేసింది.

# ‘బండి’ రాజకీయం ఎటువైపు?

● సిట్టింగ్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పీకర్కు ఫిర్యాదు ● తెలుగుదేశం పార్టీలో రాజకీయ అరంగేట్రం
● పిఆర్పి నుండి ఎమ్మెల్యేగా పోటీ ● తిరిగి టిడిపి, ఆ తర్వాత బిఆర్ఎస్ ● ఇటీవల జరిగిన తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఎమ్మెల్యేగా పోటీ ● ఏపీలో టీడీపీకి అనుగుణంగా ఫ్లెక్సీలు ● తెలంగాణలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో హడావిడి ● నాలుగు పార్టీలలో తిరుగుతూ కన్ ఫ్యూజ్ చేస్తున్న బండి రమేష్
● అసలు బండి రమేష్ ఏ పార్టీ అని అయోమయంలో పడుతున్న కాంగ్రెస్ శ్రేణులు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఈ నాయకుడు అధికార ప్రతిపక్ష, ఆంధ్రప్రదేశ్ అధికార పక్ష పార్టీల్లో తిరుగుతుండడంతో కాంగ్రెస్ శ్రేణులు కన్ ఫ్యూజ్ అవుతున్నారు. బండి రమేష్ గత కొంతకాలంగా వ్యవహరిస్తున్న రాజకీయ తీరుపై అనుమానాలు తలెత్తుతున్నాయి. అయితే ఏపీలో టిడిపి గెలుపొందిన సందర్భంగా అభినందనలు తెలుపుతూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం, పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొనడం, రాజశేఖర్ రెడ్డి జయంతి, వర్ధంతిల్లో చురుగ్గా పాల్గొనడంతో అన్ని రాజకీయ పార్టీల నేతలు కార్యకర్తలు అసలు బండి రమేష్ భవిష్యత్తు ఏ రాజకీయ పార్టీలో వెళతారన్నది చర్చ జరుగుతుంది. తెలంగాణ రాజకీయాలు ఉద్యమకారులు, ఉద్యమ ద్రోహుల మధ్య జరుగుతుంటే గత ఏడాది నవంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. బండి రమేష్ సమైక్యవాద జీవసత్వాలు గల బండి రమేష్ తెలుగుదేశం పార్టీ లో రాజకీయ అరంగేట్రం చేశారు. 2009లో అవిభక్త ఖైరతాబాద్ నుండి విడిపోయిన శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ సీటు ఆశించి బంగపడ్డారు. తెలుగు దేశం పార్టీ టికెట్ రాకపోవడంతో అప్పుడే ఆవిర్భవించిన ప్రజారాజ్యం పార్టీలో చేరి శేరి లింగంపల్లి నియోజకవర్గం నుండి పి ఆర్ పి అభ్యర్థిగా పోటీ చేసి పరా జయం పాలయ్యారు. ఆ తదుపరి తిరిగి టిడిపిలో చేరిన బండి రమేష్ 2014 లో ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్రం విడిపోవడంతో ప్రత్యేక రాష్ట్రం కోసం ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్ర సమితి అధికారంలోకి వచ్చింది. దీంతో బండి రమేష్ తెలంగాణ రాష్ట్ర సమితి లో చేరి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావ సమయంలో టిఆర్ఎస్ ను వ్యతిరేకించిన బండి రమేష్ బంగారు తెలంగాణ లక్ష్యమంటూ టిఆర్ఎస్ తో చెట్టా పట్టాలేసుకొని ఎమ్మెల్యే టికెట్ తనదేనంటూ హడావిడి చేశారు. తెలుగుదేశం పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆరికపూడి గాంధీ సైతం టిఆర్ఎస్ లో చేరడంతో శేరి లింగంపల్లి నుండి పోటీ చేయడానికి అవకాశం దక్కలేదు. దీంతో 2018 లో జరిగిన ముందస్తు ఎన్నికల్లో సైతం బండి రమేష్ టి ఆర్ ఎస్ అభ్యర్థి గెలుపుకు కృఎషి చేయాల్సి వచ్చింది. అయితే గత సార్వత్రిక ఎన్నికల్లో శేరి లింగంపల్లి నుండి టికెట్ రాదని భావించిన బండి రమేష్ బండి వీలు మార్చినట్టు కూకట్ పల్లి నియోజకవర్గంపై ఖర్చు పెట్టేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు. అయితే దశాబ్దాల తరబడి కాంగ్రెస్ పార్టీలో ఉన్న మాజీ కార్పొరేటర్ జి వెంగళరావు, సీనియర్ నాయకులు గొట్టిముక్కల పద్మారావు లు బండి రమేష్ కు టికెట్ ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరిపోయారు.

అయితే బండి రమేష్ కు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చింది కానీ మిత్ర పక్షాలైన సిపిఐ, టీజేఎస్ లను కలువుక పోవడంతో ఘోర పరాజయం పాలయ్యారు. ముచ్చటగా మూడోసారి మాధవరం కృఎష్ణారావు కూకట్ పల్లి ఎమ్మెల్యేగా 75 వేల కు పైగా ఆధిక్యంతో గెలుపొందారు. అయితే ఎమ్మెల్యేకు తక్కువ తానేమి కాదంటూ బోనాల పండుగ సందర్భంగా ప్రభుత్వం తరవున పలు అమ్మవారి ఆలయాలకు అందించే చెక్కులు అందించారు. అంతేగాక కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులతో హడావిడి చేస్తున్నారు. మరోవైపు చెరువుల పరిశీలన, సమస్యలు పరిష్కరిస్తామని తిరగడంతో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృఎష్ణారావు నియోజకవర్గంలో అధికారులను కన్ ఫ్యూజ్ చేస్తుండడం మూలంగా


టీడీపీ ఫ్లెక్సీలలో బండి రమేష్



రాజశేఖర్ రెడ్డి వర్ధంతిలో


పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో

ప్రోటోకాల్ సరిగ్గా పాటించడం లేదంటూ అధికారులపై స్పీకర్ కు ఫిర్యాదు చేశారు. దీంతో కాస్త హడావిడి తగ్గించినప్పటికీ ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో కాంగ్రెస్ నాయకుడిగా కొనసాగుతూ టీడీపీకి అనుకూలంగా పసువు రంగు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం విశేషం. ఇక వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వర్ధంతిల సందర్భంగా నివాళులర్పించడం మామూలే. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం సందర్భంగా జరిగిన కేక్ కటింగ్, రక్తదాన శిబిరాలలో పాల్గొనడం విశేషం.

ఒక నాయకుడు ఎన్ని పార్టీలు మారినప్పటికీ ఎమ్మెల్యేగా రెండుసార్లు పోటీ చేసి అనుభవమున్న నేత అధికార పార్టీలో నియోజకవర్గానికి ఇన్ ఛార్జ్ గా కొనసాగుతూ అధికార కార్యక్రమాల్లో చక్రం తిప్పుతూనే ఇతర పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం పట్ల అసలు సిసలైన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తలలు పట్టుకుంటున్నారు. అసలు బండి రమేష్ కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారా? లేదా ఇతర పార్టీలలోకి ఏమైనా వెళతారా? అన్న సందేహం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఒకప్పుడు విలువలతో రాజకీయాలు చేసే నాయకులను గుర్తు చేసుకుంటూ బండి రమేష్ ఇతర పార్టీలతో స్నేహస్తమా? మరి ఏదైనా ఆలోచన నా? అన్న విషయాన్ని పరిశీలిస్తే ఎవరికి అంతు పట్టడం లేదు. ఇప్పటికైనా బండి రమేష్ స్పష్టమైన తన వైఖరిని కాంగ్రెస్ తెలియపరచాల్సిన అవసరమైన ఎంతైనా ఉందని రాజకీయ మేధావులు భావిస్తున్నారు. అయితే బండి రమేష్ భవిష్యత్తు రాజకీయాలు ఎటువైపు తేలాలంటే భవిష్యత్తు నిర్ణయించాల్సి ఉంటుంది.

# పేద ప్రజలను ఆదుకోండి

● ఆర్ఎంపీ, పీఎంపీ సంఘాల వినతి

హైదరాబాద్, తెలంగాణ బ్యూరో: రాష్ట్రంలో భారీ వర్షాలతో ఏర్పడిన వరదల కారణంగా ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఇలాంటి సమయంలో అంటు వ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా అవగాహన కల్పించాలంటూ ఆర్ ఎంపీ, పీఎంపీ సంఘం మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసింది. అన్ని జిల్లాల్లోని పీఎంపీ, ఆర్ఎంపీ సంఘాలు ముంపు ప్రాంతాల్లోని ప్రజలను ఆదుకోవాలని పిలువు నిచ్చారు. ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలకు ప్రాథమిక వైద్యం అందించి, ప్రభుత్వాసుపత్రులకు తరలించేందుకు కృఎషి చేయాలని పేర్కొన్నారు. సీరియస్ గా ఉన్న బాధితులను హైదరాబాద్ ఆసుపత్రుల్లోనూ అడ్మిట్ చేయించాలని, క్షేత్రస్థాయిలో పనిచేసే ఆర్ఎంపీ, పీఎంపీలు ఇందుకు సహకరించాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేష్, విజ్ఞాన సంఘం నేతలు శంకర్ ముదిరాజ్, బాల బ్రహ్మాచారి, వెంకట్ రెడ్డి, మోహన్, మల్లేశం, బాలరాజులు కోరారు.

## తుంగభద్ర దిగువ ప్రాంతాలకు హెచ్చరికలు

అనంతవురం, కర్నూలు, మహబూబ్ నగర్: తుంగభద్ర ప్రాజెక్టు దిగువ ప్రాంతాల ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు అధికారులు. ప్రాజెక్టుకు మీది నుండి భారీ వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం మరిన్ని గేట్లు ఎత్తి 50 వేల క్యూసెక్కుల నీటిని కిందికి వదలనున్నట్టు అధికారులు ప్రకటించారు. అందువల్ల ప్రాజెక్టు దిగువ ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏ క్షణమైనా నివాసాలు ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు, వునరావాస కేంద్రాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. మత్స్యకారులు కాని, పశువులు మేపవ వారు కాని ఎవరూ ప్రాజెక్టు దిగువ పరిసర ప్రాంతాలకు వెళ్లరాదని హెచ్చరించారు.

# హర్యానా ఓటరు ఎటువైపు?





## జాట్ వర్సెస్ ఓబీసీ గా పోరు మారనుందా?
## కమలనాథుల్ని వెంటాడుతున్న ఓటమి భయం
## తన హస్తవాసిని మెరుగుపరుచుకున్న కాంగ్రెస్

**మరో నెల రోజుల్లో హర్యానా అసెంబ్లీకి ఎన్నికలు జరగబోతున్నాయి. ఇప్పటికే దశాబ్ధంకి పైగా బీజేపీ ఇక్కడ అధికారంలో ఉంది. అయితే ఇటీవలి లోక్‌సభ ఎన్ని కల్లో మెరుగైన ప్రదర్శనతో జోరుమీదున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికార పార్టీకి ముచ్చెమటలే పట్టిస్తోంది. దీనికి తోడు ప్రభుత్వ వ్యతిరేకత, రైతుల ఆగ్రహం వంటివి బీజేపీని కుంగదీస్తున్నాయి. వీటిని గరిష్టంగా సొమ్ము చేసుకునే ప్రయత్నాలకు హస్తం పార్టీ పదును పెడుతోంది. ప్రస్తుత ట్రెండ్ ప్రకారం చూస్తే... ఓటర్ల మదిలో ఏం ఉందో అంచనా వేయడం కష్టం. కానీ ఒక్కటి మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. పోటీ మాత్రం అధికార బీజేపీ- ప్రతిపక్ష కాంగ్రెస్ మధ్యే.**

హర్యానా అసెంబ్లీ ఎన్నికలు 2024 అక్టోబరులో జరుగనున్నాయి, ఎందుకంటే నవంబర్ 3న ప్రస్తుత అసెంబ్లీ గడువు ముగుస్తుంది. హర్యానా అసెంబ్లీలో మెజారిటీకి 46 సీట్లు అవసరం. 2019 అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ అతి పెద్ద పార్టీగా అవతరించింది మరియు జెజెపి 10 ఎమ్మెల్యేలతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 2024 ఎన్నికలలో హర్యానా అన్ని సీట్లపై త్రికోణ పోటీ ఉంది. ఐఎన్ఎల్‌డి, జెజెపి, కాంగ్రెస్ మరియు బీజేపీ ప్రధాన పార్టీలు.గా ఉన్నాయి.

ఉత్కంఠ రేపిన 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత.. మోహరించిన బలమైన కూటములు ఎన్డీఏ (293), 'ఇండియా' (234) లకు నేతృత్వం వహిస్తున్న బీజేపీ, కాంగ్రెస్‌లు తొలిసారి ఓ అసెంబ్లీ ఎన్నికల్లో దాదాపు నేరుగా తలపడుతున్న రాష్ట్రం హర్యానా. దీంతో పాటే జరుగుతున్న జమ్మూ-కాశ్మీర్ ఎన్నికల తర్వాతనే మహారాష్ట్ర, జార  ండ్ అసెంబ్లీలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. ఈ పరిస్థితుల్లో దేశ ప్రజల దృష్టినాకర్షిస్తున్న హర్యానా ఎన్నికల్ని రెండు పార్టీలూ ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. రెండు పర్యాయాలు నెగ్గి పదేండ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ 'ఆగకుండా.. పురోగమిస్తున్న హర్యానా' నినాదంతో ప్రచారం ముమ్మరం చేసింది. పదేండ్ల బీజేపీ పాలనలో అవినీతి విచ్చలవిడితనం పెరిగిందని విమర్శిస్తున్న కాంగ్రెస్ 'హర్యానా... లెక్కలు అడుగుతోంది' (హర్యానా మాంగే ఇసాబ్) నినాదంతో ప్రచారంలో దూసుకుపోతోంది.

## బీజేపీ నేల చూపులు...

2019 హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఆధిపత్యం ప్రదర్శించిన బీజేపీ, ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం కీలక అసెంబ్లీ స్థానాల పరిధిలో ఓట్ల శాతాన్ని బాగా కోల్పోయింది. ఉదాహరణకు ఫిరోజ్‌పూర్ జిర్కా, నూహ్ అసెంబ్లీ స్థానాల పరిధిలో బీజేపీకి ఏకంగా 16 శాతం చొప్పున ఓట్లు తగ్గాయి. మరోవైపు నారాయణ్‌గఢ్ వంటి చోట్ల పార్టీ ఓటు శాతం 14 శాతానికి పైగా పెరిగినా పెద్దగా లాభం లేకపోయింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో 10 స్థానాలకు పదింటినీ ఒడిసిపట్టగా తాజా ఎన్నికల్లో వాటిలో సగం సీట్లకు కోత పడింది.

## కాంగ్రెస్ పైపైకి...

కాంగ్రెస్ మాత్రం ఈ లోక్‌సభ ఎన్నికల్లో పలు అసెంబ్లీ స్థానాల పరిధిలో ఓట్ల శాతాన్ని భారీగా పెంచుకుని లాభపడింది. 2019 అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే ఆ పార్టీకి అంబాలా కంటోన్మెంట్ స్థానంలో ఏకంగా 39.8 శాతం, అంబాలా సిటీలో 36.6 శాతం చొప్పున ఓట్లు పెరిగాయి! ఓట్ల శాతం తగ్గిన అసెంబ్లీ స్థానాల్లోనూ కాంగ్రెస్‌కు చెప్పుకోదగ్గ నష్టం జరగకపోవడం విశేషం. ఉదాహరణకు పంచ్‌కులలో 4.5 శాతం, కాల్కాలో 2 శాతం మాత్రమే ఓట్లు తగ్గాయి. దాంతో 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క సీటూ గెలవలేక చతికిలపడ్డ కాంగ్రెస్, తాజా ఎన్నికల్లో ఐదు స్థానాలను కైవసం చేసుకుంది.

## బీజేపీ నమ్మకంగా ఉందా?



బీజేపీ హర్యానా మీడియా ఇన్‌చార్జి అరవింద్ సైనీ మాట్లాడుతూ అధికార వ్యతిరేకత అనేది "కాంగ్రెస్ తయారు చేసిన మీడియా ప్రచారం" అని అన్నారు. "హర్యానా సాధారణ పౌరుల మొదటి ఎంపికగా బీజేపీ. మా అంతర్గత సర్వేల ప్రకారం మేము బలమైన స్థితిలో ఉన్నాము. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో 50కి పైగా సీట్లతో పార్టీ విజయం సాధిస్తోందని, సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని అరవింద్ సైనీ అన్నారు."మేము కుటుంబ రాజకీయాలను ప్రోత్సహించడం లేదు. కాంగ్రెస్ అగ్రనేతల మధ్య అంతర్గత విభేదాలు బహిరంగ రహస్యమే. భూపిందర్ సింగ్ హుడా తన కుమారుడిని ప్రమోట్ చేయాలనుకుంటున్నాడు. కానీ బీజేపీ మాత్రం కింది స్థాయి నుంచి ఎదిగిన కార్యకర్తలకు పెద్ద పీట వేస్తోంది "అన్నారాయన. "మనోహర్ లాల్ ఖట్టర్, నయాబ్ సింగ్ సైనీ ఇద్దరూ దీనికి ప్రత్యక్ష ఉదాహరణలు. హర్యానా 50-60 సంవత్సరాల క్రితం ఎలా ఉండేది. మేము హర్యానా అభివృద్ధిని తదుపరి స్థాయికి తీసుకెళ్లాము. ప్రజలు ఈసారి కొనసాగింపు కోసం ఓటు వేస్తారు." అని ధీమా వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ తప్పుడు అంచనా

" ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అసెంబ్లీలో మ్యాజిక్ నంబర్ 46, ఇక్కడ మొత్తం 90 స్థానాలు ఉన్నాయి. హర్యానాలో ప్రజల సెంటిమెంట్ ప్రస్తుతం బిజెపికి వ్యతిరేకంగా ఉందని కాంగ్రెస్ ఈ అంశాన్ని గుడ్డిగా చెబుతోంది" అని ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు హరీష్ గౌర్ ది  అన్నారు. "అయితే, ప్రజలు ఇప్పటికీ నరేంద్ర మోదీని ఇష్టపడుతున్నారని, అది బిజెపికి పెద్ద ప్రయోజనం అని కాంగ్రెస్ తప్పుగా అంచనా వేస్తోంది. ఇది కఠినమైన పోరాటం," అని ఆయన అన్నారు. అయితే, అభ్యర్థులను ప్రకటించిన తర్వాత మాత్రమే అసలు నిజాలు తెలుస్తాయని చెప్పారు.




## ప్రజల అవగాహన

హర్యానాలో ప్రస్తుతం ప్రజల అభిప్రాయం ఏమిటంటే , బిజెపి దాదాపు 25 సీట్లకు తగ్గిపోతుంది. కాంగ్రెస్ భారీ మెజారిటీని పొంది, సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. గడచిన 10 ఏళ్లుగా ధరల పెరుగుదల, అవినీతి, ప్రజల అంచనాలను అందుకోవడంలో బీజేపీ విఫలమైందనే వాస్తవాన్ని ఇది ప్రతిబింబిస్తుంది. దశాబ్ద కాలంగా అధికారంలో ఉన్నప్పటికీ, బీజేపీ ఆశలు విభజన రాజకీయాలపైనే ఆధారపడి ఉన్నాయి, ముఖ్యంగా కుల, మత విభేదాలను ఉపయోగించి ఓటర్లను జాట్‌లు వర్సెస్ జాట్‌యేతరులు, హిందువులు వర్సెస్ ముస్లింల మధ్య చీల్చారు" అని రాజకీయ విశ్లేషకుడు లక్ష్మీకాంత్ సైనీ చెప్పారు ."పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, పరిపాలనతో ఓటర్లు విసుగు చెంది మార్పు కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారనేది వాస్తవం," అయితే అసెంబ్లీ ఎన్నికలు కాంగ్రెస్‌కు కూడా కీలకమైన పరీక్ష అని ఆయన అన్నారు. "కాంగ్రెస్ కూడా కొన్ని ముఖ్యమైన సవాళ్లను ఎదుర్కొంటుంది, ఇందులో ముఖ్యమైంది కాంగ్రెస్ పేటేంట్ అయిన అంతర్గత కుమ్ములాటలు. సరైన అభ్యర్థులను ఎంపిక చేయకపోవడం. సరైన వారిని దూరం పెట్టడం లాంటివి 2019 ఎన్నికలలో స్పష్టంగా కనిపించింది" అని సైనీ అన్నారు."కాంగ్రెస్‌కు, బిజెపి విభజన రాజకీయాల ఉచ్చులో పడకుండా ఉండటం, బదులుగా అభివృద్ధి, ఉద్యోగాల కల్పన, అసమర్థ పాలన కారణంగా గత దశాబ్దంలో కోల్పోయిన రాష్ట్ర అత్యున్నత స్థానాన్ని తిరిగి పొందడంపై దృష్టి పెట్టడం చాలా కీలకం" అని ఆయన అన్నారు.

## జాట్‌లు వెసర్స్ జాట్‌యేతరులు

రాజకీయ నిపుణుల విశ్లేషణ ప్రకారం.. అసెంబ్లీ ఎన్నికలు జాట్‌లు - నాన్‌జాట్‌ల మధ్య రాజకీయ ప్రాముఖ్యత కలిగిన యుద్ధాన్ని సూచిస్తాయి. దీనిలో మంచి పాలన కోసం ఓటు వేయడానికి ఓటర్లు పరీక్షకు గురవుతారు. హర్యానా రాజకీయాలు, సంస్కృతి, పాలనపై పుస్తకాల రచయిత పవన్ బన్సాల్ ఇలా అన్నారు: "జాట్ కమ్యూనిటీ, బిజెపి రెండు వ్యతిరేక ధృవాలు. వారు ఒకరి ప్రభావాన్ని మరొకరు తగ్గించే ప్రయత్నాలు చేస్తున్నారు. భజన్ లాల్ యుగాన్ని ప్రతిబింబిస్తూ బీజేపీ జాట్ యేతర రాజకీయాలను ఆచరిస్తోంది. కానీ ఈసారి ప్రజల సెంటిమెంట్ బిజెపికి వ్యతిరేకంగా ఉంది. హర్యానా జనాభాలో జాట్ కమ్యూనిటీ దాదాపు 27 శాతం ఉండగా, జాట్‌యేతర ఓబిసి వర్గం 32 శాతానికి దగ్గరగా ఉంది. హర్యానాకు చెందిన ఒక ప్రభావవంతమైన జాట్ నాయకుడు మాట్లాడుతూ.. జాట్‌లు రాజకీయ ప్రముఖులను - బన్సీ లాల్, దేవి లాల్, ఓం ప్రకాష్ చౌతాలా, బిఎస్ హుడాను తయారు చేశారని అన్నారు. "మేము వేచి చూసే పరిస్థితిలో ఉన్నాము. నామినేషన్లు వేయనివ్వండి" అని అన్నారు.



## జాట్ ఆధిపత్యం

నయాబ్ సింగ్ సైనీని సిఎం పదవికి ఎదగడం ద్వారా, అధికార బిజెపి స్పష్టంగా జాట్ యేతర రాజకీయాల గురించి బలమైన సందేశాన్ని పంపింది. 1970 - 1980 లలో భజన్ లాల్ శకం రాజకీయ చరిత్రను తిరగరాసింది. భజన్ లాల్ బిష్ణోయ్ - జాట్ యేతర కాంగ్రెస్ నాయకుడు - మూడు పదవీకాలాల్లో రాష్ట్రాన్ని ముఖ్యమంత్రిగా పాలించారు.

హర్యానా రాజకీయ చరిత్రను నిశితంగా విశ్లేషిస్తే, మొదటి మూడు దశాబ్దాలలో 1966 నుంచి 1999 వరకు 15 మంది సిఎంలను చూసింది. ఆ తర్వాత, ఇటీవల నియమితులైన నాయబ్ సింగ్ సైనీ - ఓం ప్రకాష్ చౌతాలా (1999-2005) కాకుండా కేవలం ముగ్గురు సిఎంలను చూసింది. భూపిందర్ సింగ్ హుడా (2005-14), మనోహర్ లాల్ ఖట్టర్ (2014 నుంచి మార్చి 2024 వరకు) ఉన్నారు.

## మాస్ లీడర్

ఆసక్తికరంగా, 1966-99 కాలంలో విజయవంతమైన ముఖ్యమంత్రులలో బన్సీ లాల్, భజన్ లాల్ పేర్లు ఉంటాయి. ఎందుకంటే వారి సంయుక్త పదవీకాలం 23-ప్లస్ సంవత్సరాల పాటు కొనసాగింది. కాంగ్రెస్‌కు చెందిన బలమైన జాట్ నాయకుడు బన్సీ లాల్ మూడు పదవీకాలాల్లో 11 ఏళ్లకు పైగా పాలించారు. భివానీ జిల్లాకు చెందిన శివ రతన్ తన్వర్ ఇలా అన్నారు. "భజన్ లాల్ జనాల నాయకుడు, అతను తన సామర్థ్యాన్ని నిరూపించుకున్నాడు. నాయకత్వ దృక్కోణం నుంచి చూస్తే, హర్యానాలో జాట్ నాయకులు రాజకీయాలను శాసించారు. ఈసారి ఎన్నికల పోరులో జాట్‌లు గెలుస్తారా? అది తెలియడానికి ఒక నెల సమయం ఉంది.

## ప్రస్తుత పరిస్థితి...

పోలింగ్‌కు ఇంకా నెల రోజులే ఉన్న తరుణంలో బీజేపీ, కాంగ్రెస్ రెండూ తమ కంచుకోటలపై పట్టు మరింత పెంచుకోవడంతో పాటు బలహీపడుతున్న ప్రాంతాల్లో నష్టాలను కట్టడి చేయడంపై ప్రధానంగా దృష్టి సారించాయి. అయితే క్రమంగా బలపడుతున్న జననాయక్ జనతా పార్టీ (జేజేపీ) నుంచి రెండు పార్టీలకూ గట్టి పోటీ ఎదురవుతోంది. ముఖ్యంగా జాట్‌లాండ్, బాగ్రీ ప్రాంతాల్లో జేజేపీ జోరు మీదుంది. ఈ నేపథ్యంలో హరియాణాలో ఈ దఫా అసెంబ్లీ ఎన్నికలు ఇటీవలి కాలంలో ఎన్నడూ లేనంత హోరాహోరీగా సాగడం ఖాయంగా కన్పిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో పార్టీలవారీ ఓటింగ్ శాతాన్ని బట్టి చూసినా అదే తేటతెల్లమవుతోంది. అదే ట్రెండు కొనసాగితే 2019లో మాదిరిగానే ఈసారి కూడా హంగ్ అసెంబ్లీ ఏర్పడ్డా ఆశ్చర్యం లేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. జాట్‌లాండ్, బాగ్రీ ప్రాంతాల్లో ఎవరిది పై చేయి అవుతుందనే దాన్నిబట్టి తుది ఫలితం ఆధారపడి ఉంటుందని చెబుతున్నారు.

**- ఎంవిఎస్ సత్య, హైదరాబాద్**

## 'బీజేపీ ఓటమి ఖాయం'



ఈ ఎన్నికల్లో హర్యానా రాజకీయాల నుంచి బీజేపీ పూర్తిగా గల్లంతవుతుందని మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత భూపిందర్ సింగ్ హుడా అన్నారు. "ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ మెజారిటీతో గెలుస్తుంది. బీజేపీ దుమ్ము దులిపేస్తుంది. గత దశాబ్ద కాలంగా అభివృద్ధిలో రాష్ట్రాన్ని బీజేపీ నాశనం చేసింది. రాష్ట్ర ఎన్నికలకు కేవలం ఆరు నెలల ముందు తన నాయకత్వాన్ని మార్చడానికి ఇది కచ్చితంగా కారణం," అని హుడా అన్నారు.

## 10 వేల పరుగులు చేయకపోతే సిగ్గుపడాలి.. కోహ్లీ-హర్భజన్ సంభాషణ



ప్రస్తుతం ప్రపంచంలో మేటి బ్యాటర్లలో ఒకడిగా గుర్తింపు తెచ్చుకున్న విరాట్ కోహ్లీ కెరీర్ ఆరంభంలో కాస్త ఇబ్బందిపడ్డాడు. క్రమక్రమంగా తన నైపుణ్యాలను మెరుగుపర్చుకుంటూ, సీనియర్లు ఇచ్చిన సలహాలు, సూచనలు పాటిస్తూ స్టార్ బ్యాటర్గా ఎదిగాడు. కెరీర్ మొదట్లో కోహ్లీతో జరిపిన సంభాషణను టీమ్ఇండియా మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ తాజాగా పంచుకున్నాడు.నాకు ఒక సంఘటన గుర్తుంది. అది శ్రీలంకతో జరిగిన వన్డే సిరీస్. అజంతా మెండిస్ వరుసగా వికెట్లు తీస్తున్నాడు. అప్పుడు క్రీజులోకి వచ్చిన కోహ్లీ స్వేచ్ఛగా ఆడి అర్ధశతకం చేశాడు. అతను నన్ను పాజీ (అన్న) నేను ఎలా ఆడాను? అని అడగ్గా బాగా ఆడావు అని చెప్పా. పాజీ నేను ఔట్ కాకుండా మరిన్ని పరుగులు చేయాల్సింది అన్నాడు. అతడి యాటిట్యూడ్ నాకు నచ్చింది. కోహ్లీ టెస్ట్ క్రికెట్ విషయానికొస్తే.. ఈ ఫార్మాట్లో అతని అరంగేట్రం వెస్టిండీస్పై జరిగింది. విండీస్ పేసర్ ఫిడెల్ ఎడ్వర్డ్స్ రెండు ఇన్నింగ్స్లోనూ షార్ట్ బాల్తో కోహ్లీని బోల్తా కొట్టించాడు. దీంతో అతడు తీవ్ర నిరాశకు గురయ్యాడు. సరిగ్గా బ్యాటింగ్ చేయలేనా?అనే అనుమానాలు పెంచుకున్నాడు. అప్పుడు నేను కోహ్లీతో టెస్ట్ క్రికెట్లో 10,000 పరుగులు చేయకపోతే నువ్వు సిగ్గుపడాలి. నీకు టెస్టుల్లో 10 వేల రన్స్ చేయగలిగే సత్తా ఉంది. నువ్వు దీన్ని పూర్తి చేయకపోతే అది తప్పే అవుతుంది అని కోహ్లీతో చెప్పానని హర్భజన్ సింగ్ గుర్తు చేసుకున్నాడు.ధోనీ, రోహిత్శర్మ కెప్టెన్సీ మధ్య తేడాలను కూడా భజ్జీ వివరించాడు. హర్భజన్ వీరిద్దరి నాయకత్వంలో ఆడిన సంగతి తెలిసిందే. ధోనీ ఎప్పుడూ ఆటగాళ్ల దగ్గరకు వెళ్లి ఇలా ఆడు, అలా బౌలింగ్ చేయ్ అని చెప్పడు. తప్పుల నుంచి వారే స్వయంగా నేర్చుకునేలా చూస్తాడు. ఈ విషయంలో రోహిత్ శైలి భిన్నంగా ఉంటుంది. రోహిత్ ప్రతీ ఆటగాడి భుజంపై చేయి వేసి మాట్లాడతాడు. నువ్వు ఇది చేయగలవ్ అనే నమ్మకాన్ని ఇచ్చి ప్రోత్సహిస్తాడు అని హర్భజన్ వివరించాడు.

# పారాలింపిక్స్‌లో భారత్ హవా



పారిస్: ఆగస్ట్ 28 నుంచి సెప్టెంబర్ 8 వరకు జరగనున్న 2024 పారిస్ పారాలింపిక్స్లో రికార్డు స్థాయిలో 84 మంది పారా అథ్లెట్లు భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ పారాలింపిక్స్లో 12 విభాగాల్లో భారత్ పోటీపడుతోంది. పారిస్ పారాలింపిక్స్లో భారత్ హవా కొనసాగుతోంది. నేటివరకు 15 పతకాలు ఖాతాలో వేసుకున్న భారత్.. పట్టికలో 15వ స్థానంలో ఉంది. ఈ పతకాల సంఖ్య మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి. నేడు షూటింగ్, షాట్పుట్, హైజంప్, జావెలిన్త్రో పోటీల్లో పారా అథ్లెట్లు పోటీ పడుతున్నారు.
2020 టోక్యో పారాలింపిక్స్లో భారత్ అత్యధిక పతకాలను గెలుచుకుంది. ఐదు స్వర్ణాలు, ఎనిమిది రజతాలు, ఆరు కాంస్యాలతో సహా 19 పతకాలను భారత్ ఖాతాలో వేసుకుంది. పారిస్ పారాలింపిక్స్లో ఇప్పటికే 15 మెడల్స్ గెలిచి.. రికార్డు పతకాల దిశగా సాగుతోంది.
ఈసారి పారా సైక్లింగ్, పారా రోయింగ్ సహా బ్లైండ్ జూడో క్రీడలలో సైతం భారతీయ పారా అథ్లెట్లు పాల్గొంటున్నారు. సోమవారం ప్రదర్శన చేసిన షట్లర్లు ఒకే రోజు నాలుగు పతకాలు అందించారు.
డిస్కస్ త్రో, ఆర్చరీలో కూడా మెడల్స్ వచ్చాయి. పతక విజేతల పూర్తి జాబితాను ఓసారి చూద్దాం.
పతక విజేతల జాబితా:
1 అవని లేఖా షూటింగ్ మహిళల 10మీ ఎయిర్ రైఫిల్ స్టాండింగ్ 1 స్వర్ణం
2 మోనా అగర్వాల్ షూటింగ్ మహిళల 10మీ ఎయిర్ రైఫిల్ స్టాండింగ్ 1 కాంస్యం
3 ప్రీతి పాల్ అథ్లెటిక్స్ మహిళల 100మీ 35 కాంస్యం
4 మనీష్ నర్వాల్ షూటింగ్ పురుషుల 10మీ ఎయిర్ పిస్టల్ 1 రజతం
5 రుబీనా ఫ్రాన్సిస్ షూటింగ్ మహిళల 10మీ ఎయిర్ పిస్టల్ 1 కాంస్యం
6 ప్రీతి పాల్ అథ్లెటిక్స్ మహిళల 200 మీటర్ల 35 కాంస్యం
7 నిషాద్ కుమార్ అథ్లెటిక్స్ పురుషుల హైజంప్ 47 రజతం
8 యోగేష్ కథునియా అథ్లెటిక్స్ పురుషుల డిస్కస్ త్రో 56 రజతం
9 నితీష్ కుమార్ బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ 3 స్వర్ణం
10 తులసిమతి మురుగేసన్ బ్యాడ్మింటన్ మహిళల సింగిల్స్ 5 రజతం
11 మనీషా రామదాస్ బ్యాడ్మింటన్ మహిళల సింగిల్స్ 5 కాంస్యం
12 సుహాస్ యతిరాజ్ బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ 4 రజతం
13 రాకేష్ కుమార్ / శీతల్ దేవి ఆర్చరీ మిక్స్డ్ టీమ్ కాంపౌండ్ ఓపెన్ కాంస్యం
14 సుమిత్ యాంటిల్ అథ్లెటిక్స్ జావెలిన్ త్రో 64 స్వర్ణం
15 నిత్య శ్రీ శివన్ బ్యాడ్మింటన్ మహిళల సింగిల్స్ 6 కాంస్యం.

# శీతల్, రాకేశ్ జోడీకి కాంస్యం



పారిస్ : ఎన్నో అంచనాలతో బరిలో దిగి వ్యక్తిగత విభాగంలో నిరాశపర్చిన శీతల్ దేవి, రాకేశ్ కుమార్ మిక్స్లో మాత్రం అదరగొట్టారు. కాంపౌండ్ మిక్స్డ టీమ్లో ఈ జోడీ కాంస్యం సొంతం చేసుకుంది. కంచు పతక పోరులో టాప్సీడ్ శీతల్- రాకేశ్ 156-155 తేడాతో ఎలోనోరా- మాటియో (ఇటలీ)పై విజయం సాధించారు. హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్లో తొలి రౌండ్లో 38-40తో భారత్ వెనుకబడింది. కానీ రెండో రౌండ్లో 40-38తో ప్రత్యర్థిని అందుకుంది. మూడో రౌండ్లో 38-39తో మళ్లీ వెనుకంజలో నిలిచినా.. చివరి రౌండ్లో 40-38తో పతకాన్ని దక్కించుకుంది. అంతకుముందు సెమీస్లో భారత ద్వయం షూటాఫ్లో ఇరాన్ చేతిలో ఓడింది. మొదట 152-152తో రెండు జంటలు సమంగా నిలిచాయి. షూటాఫ్లోనూ రెండు జోడీలు 20 చొప్పున స్కోరు చేశాయి. కానీ ప్రత్యర్థి బాణాలు లోపలి వృత్తానికి దగ్గరగా ఉండటంతో భారత్కు ఓటమి తప్పలేదు.

**ఆమె ఓ అద్భుతం...**

మహాభారతంలో ఏకలవ్యుడి బొటనవేలిని ద్రోణాచార్యుడు గురు దక్షిణగా ఇవ్వమంటాడు. అర్జునుడిని మించిన విలుకాడు ఉండొద్దనే ఉద్దేశంతో.. బొటనవేలు లేకుంటే బాణాలు విసరలేడని అలా అడుగుతాడు. విల్లును పట్టుకుని.. నారిని లాగి.. శరములు వదలాలంటే రెండు చేతులూ ఉండాల్సిందే!
మరి రెండు చేతులు లేకున్నా.. గురి చూసి బాణాలు విసిరితే! కాలితో విల్లును పట్టుకుని.. భుజం సాయంతో నారిని లాగి.. లక్ష్యానికి శరములను గురి పెడితే! అదో అద్భుతం. ఆ అద్భుతం పేరే శీతల్ దేవి. అసాధ్యాన్ని సాధ్యం చేసిన ఘటికురాలు ఆమె. విధినే ఎదిరించిన సంకల్ప బలం ఆమె సొంతం. ప్రపంచవ్యాప్తంగా ఎంతోమందికి ఆమె స్ఫూర్తి మంత్రం.
వివిధ వైకల్యాలు ఉన్న వాళ్లు సవాళ్లను దాటి పారాలింపిక్స్లో రాణిస్తున్నారు. కానీ వీళ్లందరికంటే కూడా శీతల్ దేవి కథ వేరు. ఆమె పడుతున్న కష్టం వేరు. ఆమె సాధిస్తున్న ఘనతలు వేరు. అందుకే పారాలింపియన్లలో శీతల్ స్థాయి వేరు. 2007 జనవరి 10న జమ్ముకశ్మీర్లోని కిష్టావార్ జిల్లాలో శీతల్ పుట్టింది. కానీ ఆ తల్లిదండ్రులకు ఆనందం లేకుండాపోయింది. అరుదైన వైద్య పరిస్థితి ఫోకోమెలియా (కాళ్లు, చేతులు తదితర అవయవాలు ఎదగకపోవడం) కారణంగా ఆమె రెండు చేతులు లేకుండానే పుట్టింది. కానీ వైకల్యాన్ని వెనక్కినెట్టి శీతల్ ముందుకు సాగింది. కాళ్లతోనే చెట్లు ఎక్కేది. 2021లో సైన్యం నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న శీతల్ ఆత్మవిశ్వాసం ఆర్మీ కోచ్లు అభిలాష చౌదరి, కుల్దీప్ వాధ్వాన్ను ఆకట్టుకుంది. ఆమెకు ఆర్చరీలో శిక్షణ ఇద్దామంటే.. వైద్యులు కృత్రిమ చేతులు పెట్టడం సాధ్యం కాదన్నారు. అప్పుడే రెండు చేతులు లేకపోయినా 2012 పారాలింపిక్స్ ఆర్చరీలో రజతం గెలిచిన అమెరికా ఆర్చర్ మ్యాట్ స్టట్జ్మన్ గురించి తెలిసింది. శీతల్కూ అలాగే శిక్షణనిచ్చారు. 11 నెలల శిక్షణతోనే గతేడాది ప్రపంచ పారా ఆర్చరీ ఛాంపియన్షిప్లో రజతం గెలిచింది. ఈ పోటీల్లో పతకం గెలిచిన చేతుల్లేని మొదటి అమ్మాయి శీతల్. ఆసియా పారా క్రీడల్లో రెండు స్వర్ణాలు, ఓ రజతం నెగ్గింది. ప్రపంచ నంబర్వన్ మహిళా కాంపౌండ్ పారా ఆర్చర్గానూ ఎదిగింది. మరోవైపు పురుషుల కాంపౌండ్ వ్యక్తిగత విభాగంలో త్రుటిలో పతకం కోల్పోయిన ప్రపంచ నంబర్వన్ రాకేశ్ కుమార్ కూడా జమ్ము నుంచి వచ్చినవాడే. 2009లో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ రాకేశ్ చక్రాల కుర్చీకే పరిమితమవాల్సి వచ్చింది. నడవలేని తన నిస్సహాయతను, వైద్య ఖర్చులను భరించలేని కుటుంబ పరిస్థితిని చూసి మూడు సార్లు ఆత్మహత్యకు ప్రయత్నించాడు. కుటుంబ సభ్యులు, స్నేహితులు కాపాడారు. 2017లో స్థానిక ఆర్చరీ శిబిరంలో కోచ్ను కలవడంతో అతని కథ మారింది. 39 ఏళ్ల రాకేశ్.. గతేడాది ప్రపంచ ఛాంపియన్షిప్లో మిక్స్డ స్వర్ణం గెలిచాడు. ఆసియా పారా క్రీడల్లో ఓ స్వర్ణం, రెండు రజతాలు దక్కించుకున్నాడు.

# ధోనీ మంచి అంపైర్ అవుతాడు : అనిల్ చౌదరి



భారత క్రికెట్లో ఎంఎస్ ధోనీ రివ్యూ అంటేనే ఫ్యాన్స్లో ప్రత్యేకమైన క్రేజ్ ఉంది. అతడు కీపింగ్ చేస్తుండగా.. చేత్తో టి సింబల్ చూపాడంటే బ్యాటర్ పెవిలియన్ దారి పట్టినట్లే అని ఫ్యాన్స్ నమ్ముతారు. అందుకే డీఆర్ఎస్ను ఇండియన్ ఫ్యాన్స్ ధోనీ రివ్యూ సిస్టమ్ అని ముద్దుగా పిలుచుకొంటారు. తాజాగా అంపైర్ అనిల్ చౌదరి ఓ యూట్యూబ్ ఛానెల్లో మాట్లాడుతూ ఎంఎస్డీపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.
ధోనీ రివ్యూలకు అన్ని సార్లూ సానుకూల నిర్ణయాలు రావు. కొన్ని సార్లు ప్రతికూలంగా కూడా ఉండొచ్చు. కానీ, అతడి అంచనాలు వాస్తవాలకు చాలా దగ్గరగా ఉంటాయి. ధోనీకి ఆట విషయంలో చాలా అవగాహన ఉంది. చాలా సందర్భాల్లో ఇతరులు అనవసరంగా అప్పీల్ చేయకుండా ఆపుతాడు. ధోనీ కనుక ఏడు గంటలు మైదానంలో గడిపేందుకు సిద్ధంగా ఉంటే.. మంచి అంపైర్ అవుతాడు అని అనిల్ అభిప్రాయం వ్యక్తం చేశాడు.
ఇటీవల కాలంలో భారత క్రికెట్లో రిషభ్ పంత్ చాలా వేగంగా పరిణతి సాధిస్తున్న కీపరని అనిల్ పేర్కొన్నాడు. రిషభ్ పంత్ గతంలో కంటే బాగా పరిణతి సాధించాడు. అనుభవమే కీలకం. క్రికెట్లో వికెట్ కీపర్ చూసినట్లు బంతి గమనం మరెవరూ ఫాలోకాలేరు. కొంత మంది అత్యుత్తమ అంపైర్లు వికెట్ కీపర్ల కదలికలను బట్టి నిర్ణయాలు తీసుకొంటారు. ఎందుకంటే వారు బంతిని బాగా ఫాలోఅవుతారు అని పేర్కొన్నాడు.
ఇక ప్రస్తుత కెప్టెన్ రోహిత్శర్మను చూస్తే సాధారణంగా కనిపిస్తాడని అయితే మైదానంలో అతడి ఆలోచనలు.. నిర్ణయాలు అసాధారణంగా ఉంటాయని కితాబిచ్చాడు అంపైర్ అనిల్ చౌదరి. రోహిత్శర్మ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు అంపైర్ల పని కూడా తేలిక అవుతుందని తెలిపాడు.

## లార్డ్స్ వేదికగా డబ్ల్యూటీసీ ఫైనల్

### తేదీ ప్రకటించిన ఐసీసీ



ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ (2023-25) ఫైనల్ తేదీ ఖరారైంది. లండన్లోని ప్రఖ్యాత లార్డ్స్ మైదానంలో జూన్ 11-15 మధ్య ఈ ఫైనల్ను నిర్వహించనున్నారు. జూన్ 16 రిజర్వ్ డేగా ఉంటుంది. ఈ మేరకు ఐసీసీ ప్రకటన విడుదల చేసింది. లార్డ్స్లో డబ్ల్యూటీసీ ఫైనల్ జరగడం ఇదే మొదటిసారి. తొలి ఎడిషన్ ఫైనల్ (2021) సౌత్హాంప్టన్ వేదికగా, రెండవ ఎడిషన్ ఫైనల్ (2023) ఓవల్ వేదికగా నిర్వహించనున్నారు. ఈ రెండింటిలోనూ ఫైనల్కు చేరుకున్న భారత్.. రన్నరప్తోనే సరిపెట్టుకుంది. 2021లో ఆస్ట్రేలియా, 2023లో న్యూజిలాండ్ ఛాంపియన్గా నిలిచాయి. ప్రస్తుతం ఈ డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో టీమ్ఇండియా అగ్రస్థానంలో ఉంది. ఆస్ట్రేలియా రెండో స్థానంలో, న్యూజిలాండ్ మూడో స్థానంలో ఉన్నాయి. పాకిస్థాన్పై రెండు టెస్టుల సిరీస్ను క్లీన్స్వీప్ చేసిన బంగ్లాదేశ్ నాలుగో స్థానానికి దూసుకొచ్చింది. ఈ సారి కూడా భారత్ ఫైనల్కు చేరే అవకాశముంది. ఇక, కొన్ని నెలలుగా టెస్టు క్రికెట్ ఆడని టీమ్ఇండియా త్వరలో వరుస సిరీస్లో తలపడనుంది. సెప్టెంబరు 19 నుంచి భారత్, బంగ్లాదేశ్ మధ్య రెండు టెస్టుల సిరీస్ ప్రారంభంకానుంది. తర్వాత న్యూజిలాండ్తో మూడు టెస్టులు, ఆస్ట్రేలియాతో ఐదు టెస్టులు (బోర్డర్-గావస్కర్ ట్రోఫీ) ఆడనుంది.

## టెస్టు క్రికెట్‌లో బంగ్లాదేశ్ సంచలనం

### పాకిస్థాన్‌పై సిరీస్ క్లీన్‌స్వీప్



రావల్పిండి: టెస్టు క్రికెట్లో బంగ్లాదేశ్ సంచలనం సృష్టించింది. నిరసనలు, అల్లర్లతో తమ దేశం అట్టుడుకుతున్న పరిస్థితుల్లో.. స్ఫూర్తిమంతమైన ప్రదర్శనతో అదరగొట్టింది. పాకిస్థాన్తో రెండు టెస్టుల సిరీస్ను 2-0తో క్లీన్స్వీప్ చేసి చరిత్ర సృష్టించింది. పాక్పై బంగ్లాదేశ్ టెస్టు సిరీస్ గెలవడం ఇదే మొదటిసారి. రావల్పిండి వేదికగా జరిగిన రెండో టెస్టులో బంగ్లాదేశ్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 185 పరుగుల లక్ష్యఛేదనలో ఓవర్ నైట్ స్కోరు 42/0తో (రెండో ఇన్నింగ్స్) మంగళవారం, ఐదో రోజు ఆటను ప్రారంభించిన ఆ జట్టు 56 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి టార్గెట్ని అందుకుంది. ఓపెనర్లు జకీర్ హసన్ (40), షాద్మాన్ ఇస్లామ్ (24), నజ్ముల్ హొస్సేన్ శాంటో (38), మోమినుల్ హక్ (34), ముష్ఫికర్ రహీమ్ (22★), షకీబ్ అల్ హసన్ (21★) రాణించారు. పాక్ బౌలర్లలో మీర్ హంజా, షెజాద్, అబ్రార్ అహ్మద్, ఆఘా సల్మాన్ తలో వికెట్ పడగొట్టారు.
తొలి ఇన్నింగ్స్లో పాకిస్థాన్ 274 పరుగులకు ఆలౌటైంది. బంగ్లాదేశ్ ఫస్ట్ ఇన్నింగ్స్లో 26 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో లిటన్ దాస్ (138), మెహదీ హసన్ మిరాజ్ (78) ఆదుకోవడంతో 262 రన్స్కు ఆలౌటైంది. రెండో ఇన్నింగ్స్లో బంగ్లా పేసర్లు హసన్ మహ్మద్ (5/43), నహీద్ రాణా (4/44) విజృంభించడంతో రెండో ఇన్నింగ్స్లో పాక్ 172కే కుప్పకూలింది. సల్మాన్ ఆఘా (47 నాటౌట్), మహ్మద్ రిజ్వాన్ (43) పోరాడకపోతే పాక్ ఆ మాత్రం స్కోరు కూడా చేసేది కాదు.
విదేశీ గడ్డపై బంగ్లాదేశ్ టెస్టు సిరీస్ విజయాలు
2-0 (2) వెస్టిండీస్ (2009)
1-0 (1) జింబాబ్వే (2021)
2-0 (2) పాకిస్థాన్ (2024)

## మళ్లీ తుది జట్టు నుంచి తప్పించాలనే

## ఆలోచన రాకుండా చేశా



ఈ తరం అత్యుత్తమ బౌలర్లలో ఒకడైన మహ్మద్ షమి కొన్నాళ్లుగా భారత పేస్ బౌలింగ్ విభాగానికి కీలకంగా ఉన్నాడు. ముఖ్యంగా టెస్టులు, వన్డేల్లో అతడు గణనీయమైన ప్రభావం చూపుతున్నాడు. 2023 వన్డే ప్రపంచకప్లో భారత్ ఫైనల్కు చేరడంలో షమి ప్రధాన పాత్ర పోషించాడు. 7 మ్యాచ్లోనే 24 వికెట్లు పడగొట్టి టోర్నీలో అత్యధిక వికెట్లు సాధించిన వీరుడిగా నిలిచాడు. ఈ టోర్నమెంట్ ఆరంభ మ్యాచ్లో షమికి తుది జట్టులో అవకాశం దక్కలేదు. దీంతో టీమ్ఇండియా మేనేజ్మెంట్పై విమర్శలు వచ్చాయి. హార్దిక్ పాండ్య గాయపడిన తర్వాత షమికి ఛాన్స్ ఇచ్చారు. ఈ అవకాశాన్ని అతడు సద్వినియోగం చేసుకున్నాడు. ఇటీవల ఓ సంస్థ నిర్వహించిన క్రికెట్ అవార్డుల కార్యక్రమంలో షమితోపాటు రోహిత్ శర్మ, మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్తోపాటు మరికొంతమంది ఆటగాళ్లు పాల్గొన్నారు. ఈ క్రమంలోనే వరల్డ్ కప్లో తుది జట్టు నుంచి తప్పించినప్పుడు ఎలా ఫీలయ్యావనే ప్రశ్న షమికి ఎదురవగా.. తనకిది అలవాటైపోయిందని షమి ఆసక్తికరంగా సమాధానమిచ్చాడు.
2015, 2019 ప్రపంచకప్తోపాటు 2023 వరల్డ్ కప్లోనూ ఇలానే జరిగింది. నాకు అవకాశం దక్కగానే మంచి ప్రదర్శనలు ఇచ్చి నన్ను మళ్లీ డ్రాప్ చేయాలనే ఆలోచన టీమ్మేనేజ్మెంట్కు రాకుండా చేశా. కష్టపడి పనిచేస్తూ నిరూపించుకునేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటా. తుది జట్టులో ఛాన్స్ దక్కకపోతే బెంచ్కు పరిమితమై మైదానంలోని ఆటగాళ్లకు నీళ్లు మాత్రమే ఇవ్వగలను. అందుకే అవకాశం వచ్చినప్పుడు దాన్ని సద్వినియోగం చేసుకోవడం మంచిది అని షమి అన్నాడు. షమి సరదాగా సమాధానమివ్వడంతో అక్కడున్న రోహిత్ శర్మ, రాహుల్ ద్రవిడ్, శ్రేయస్ అయ్యర్, సునీల్ గావస్కర్, హర్మన్ప్రీత్ కౌర్, దీప్తి శర్మ ముఖాల్లో నవ్వులు పూశాయి.
గాయానికి శస్త్రచికిత్స చేయించుకున్న షమి కొన్ని నెలలుగా భారత జట్టుకు దూరంగా ఉన్నాడు. ప్రస్తుతం కోలుకున్న అతడు సెప్టెంబరు 19 నుంచి బంగ్లాదేశ్తో జరగనున్న రెండు టెస్టుల సిరీస్తో పునరాగమనం చేయాలని చూస్తున్నాడు.

సూర్య సినిమా

# వరద బాధితులకు విరాళం











50 ఏళ్ల నుంచి నా నట ప్రస్థానం సాగుతూనే ఉంది- వెలుగుతూనే ఉంది. తెలుగు భాష ఆశీస్సులతో, తెలుగుజాతి అభిమాన నీరాజనాలతో పెనవేసుకున్న బంధం ఇది.. ఈ ఋణం తీరనిది. ప్రస్తుతం తెలుగు నేలను వరద ముంచెత్తుతోంది. ఈ విపత్కర పరిస్థితులలో బాధాతప్త హృదయంతో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.50 లక్షలు., తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.50 లక్షలు నా బాధ్యతగా బాధిత ప్రజల సహాయార్థం విరాళంగా అందిస్తున్నాను. రెండు రాష్ట్రాలలో మళ్ళీ అతి త్వరలోనే సాధారణ పరిస్థితులు నెలకొనాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను.

భారీ వర్షాలు తెలుగు రాష్ట్రాల్ని ముంచెత్తిన సంగతి తెలిసిందే. దీంతో సినీ పరిశ్రమ నుంచి పెద్ద ఎత్తున విరాళాలు అందుతున్నాయి. ఇప్పటికే పలువురు నటులు, నిర్మాతలు విరాళం అందించగా తాజాగా మరింత మంది ముందుకొచ్చారు. దర్శకుడు త్రివిక్రమ్, నిర్మాతలు ఎస్ . రాధాకృష్ణ, నాగవంశీ 50 లక్షలు విరాళం ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ కి 25 లక్షలు, తెలంగాణకు 25 లక్షలు చొప్పున 50 లక్షలు ముఖ్యమంత్రుల సహాయ నిధికి అందజేస్తున్నట్లు తెలిపారు. వరద బాధితులకు అండగా తనవంతు సాయాన్ని అందించటానికి ఆయన ముందుకు వచ్చారు. భారీ వర్షాల వల్ల ఉభయ తెలుగు రాష్ట్రాల్లో జరుగుతోన్న ఆస్తి, ప్రాణ నష్టాలు మమ్మల్ని ఎంతగానో కలచి వేసాయి. ఆ విపత్తు నుంచి తెలుగు ప్రజలు త్వరగా కోలుకోవాలని ఆ దేవుడిని ప్రార్థిస్తూ మా వంతు సహాయం అందిస్తున్నాం%-% అన్నారు. అలాగే యువ నటుడు సిద్దు జొన్నలగడ్డ కూడా ఆపన్న హస్తం అందించారు. ఒక్కో రాష్ట్రానికి 15 లక్షలు చొప్పున రెండు తెలుగు రాష్ట్రాలకు 30 లక్షలు విరాళం అందించారు. తెలుగు రాష్ట్రాలను వరదలు ముంచెత్తడం బాధాకరం. ప్రజలు పడుతోన్న ఇబ్బంది చూస్తుంటే ఎవరికీ ఇలాంటి పరిస్థితి రాకూడదనిపిస్తుంది. ఈ వరదలు చాలా కుటుంబాలను కష్టాల్లోకి నెట్టేసాయి. ఇలాంటి సమయంలో ఒకరికొకరు తోడుగా ఉండటం ఎంతైనా అవసరం. వరద బాధితులకు నా వంతుగా తెలుగు రాష్ట్రాలకు 30 లక్షలు అందిస్తున్నా. ఇది కొంత మందికి ఏదో రూపంలో ఉపయోగ పడుతుందని ఆశిస్తున్నాను అని అన్నారు.







## ‘The GOAT’ మూవీ హోల్సమ్ ఎంటర్ టైనర్ - డైరెక్టర్ వెంకట్ ప్రభు




దళపతి విజయ్, క్రియేటివ్ డైరెక్టర్ వెంకట్ ప్రభుల మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ %ఉష్ట్రవ +ూాూ% (ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్). ఎజిఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రై లిమిటెడ్‌పై కల్పాతి ఎస్ అఘోరమ్, కల్పాతి ఎస్ గణేష్, కల్పాతి ఎస్ సురేష్ నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ ఈ పాన్ ఇండియా మూవీ తెలుగు వెర్షన్‌ను గ్రాండ్ గా విడుదల చేస్తున్నారు. ఇప్పటికే సెన్సేషనల్ ప్రమోషనల్ కంటెంట్ తో నేషనల్ వైడ్ గా ఈ సినిమా హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ‘The GOAT’ సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. డైరెక్టర్ వెంకట్ ప్రభు మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. The GOAT మూవీ హోల్సమ్ ఎంటర్ టైనర్. థియేటర్స్ లో అందరూ చాలా ఎంజాయ్ చేస్తారు. దళపతి విజయ్ ని చాలా కొత్తగా ప్రజెంట్ చేశాం. సెప్టెంబర్ 5న థియేటర్స్ లో సినిమా చూసి ఎలా వుందో చెప్పండి. మైత్రీ మూవీ మేకర్స్ కి థాంక్ యూ. వారు ఈ సినిమాని రిలీజ్ చేయడం ఒక హానర్‌గా భావిస్తున్నాను. సెప్టెంబర్ 5న సినిమాని థియేటర్స్ లో ఎంజాయ్ చేయండి. బాలయ్యగారు సినీ పరిశ్రమలో యాభై ఏళ్ళు పూర్తి చేసుకోవడం చాలా ఆనందంగా వుంది. ఆయనకి మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు. జై బాలయ్య. తెలుగు ఇండస్ట్రీలో ‘GOAT’ బాలయ్య గారు’ అన్నారు.

## ‘జనక అయితే గనక’ ఆద్యంతం నవ్వించేలా ... నిర్మాత దిల్ రాజు



వెర్సటైల్ యాక్టర్ సుహాస్, సంగీర్తన హీరో హీరోయిన్లుగా దిల్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందిన తాజా చిత్రం ‘జనక అయితే గనక’. శిరీష్ సమర్పణలో హర్షిత్ రెడ్డి, హన్షిత ఈ సినిమాను నిర్మించారు. ఈ చిత్రాన్ని సందీర్ రెడ్డి బండ్ల డైరెక్ట్ చేశారు. సెప్టెంబర్ 7న ఈ సినిమా గ్రాండ్ రిలీజ్ కానుంది. ఈ క్రమంలో చిత్రయూనిట్ మీడియా ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో దిల్ రాజు మాట్లాడుతూ.. “జనక అయితే గనక’ సెన్సార్ అయింది. యూ/ఏ సర్టిఫికేట్ ఇచ్చారు. ఆల్రెడీ టీజర్, ట్రైలర్, పాటలు అన్నీ కూడా అందరినీ ఆకట్టుకున్నాయి. సుహాస్ తన ప్రతీ సినిమాతో ఒక్కో మెట్టు ఎక్కుతూనే ఉన్నాడు. కొత్త కథలను చెప్పేందుకు ప్రయత్నిస్తూనే ఉన్నాడు. ఓ మామూలు స్థాయి నుంచి వచ్చి ఇప్పుడు ఆయన ఎంచుకుంటున్న కథలు, స్క్రిప్ట్‌లు చాలా గొప్పగా ఉన్నాయి. సుహాస్ అంటే మినిమం గ్యారెంటీ అని యూఎస్ డిస్ట్రిబ్యూటర్లు కూడా చెబుతున్నారు. దిల్‌రాజు ప్రొడక్షన్ అంటే ఫ్యామిలీతో చూడదగ్గ సినిమానే ఉంటుంది. కాకపోతే ఈ సినిమా కథ కాస్త డిఫరెంట్‌గా ఉంటుంది. కాస్త పక్కకు జరిగి ఈ కథను చేసినా ఆ లైన్ దాటకుండా తీశాం. ఆడియెన్స్‌ను ఎడ్యుకేట్ చేసేలా ఉంటుంది. సినిమా గురించి నేను తక్కువ మాట్లాడతాను. సినిమానే ఎక్కువ మాట్లాడాలని కోరుకుంటున్నాను. విజయ్ బుల్గానిన్ మంచి పాటలు ఇచ్చారు. ఈ సినిమా మాత్రం ఆద్యంతం నవ్వించేలా ఉంటుంది. ఓ మంచి సందేశాన్ని ఇచ్చారు అనే ఆలోచనతో థియేటర్ నుంచి బయటకు వస్తారు’ అని అన్నారు.

## “పోలీస్ వారి హెచ్చరిక”



అభ్యుదయ దర్శకుడు బాబ్జీ దర్శకత్వంలో తూలిక తనిష్క్ క్రియేషన్స్ పతాకంపై బెల్లి జనార్థన్ నిర్మిస్తున్న “పోలీస్ వారి హెచ్చరిక” చిత్రం ఫస్ట్ లుక్ ను హీరో శ్రీకాంత్ తన నివాసం లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ “టైటిల్ ఎంత ఆకర్షణీయం గా ఉందో ఫస్ట్ లుక్ కూడా అంతే ఆకర్షణీయంగా ఉందని, ఎవరినైనా తాళ్ళతోనో, సంకెళ్ళతోనో కట్టి బంధిస్తారని, కానీ ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ లో ఒక పోలీస్‌ను తుపాకులతో కట్టి బంధించడం నిజంగా కొత్తగా ఉందని, ఎప్పుడూ కొత్త కథలతో, కొత్త ఆలోచనలతో అడుగులేసే దర్శకుడు బాబ్జీ ఈ సినిమాతో మంచి సక్సెస్ సాధిస్తాడని నాకు గట్టి నమ్మకం ఉందని” ఉద్ఘాటించారు. “సినీ పరిశ్రమలో నేను అన్నయ్య అని పిలిచేది హీరో శ్రీకాంత్ గారిని మాత్రమేనని, మంచి మనసున్న శ్రీకాంత్ గారి చేతులమీదుగా ఫస్ట్ లుక్ ను విడుదల గావించుకున్న మా “పోలీస్ వారి హెచ్చరిక” చిత్రాన్ని మంచి మనసున్న ప్రేక్షక మహాశయులు గొప్పగా ఆదరిస్తారనే నమ్మకం మాకుందని” దర్శకుడు బాబ్జీ అన్నారు. నిర్మాత బెల్లి జనార్థన్ మాట్లాడుతూ “ఎప్పటికైనా హీరో శ్రీకాంత్ గారితో ఒక ఫోటో దిగాలనుకున్నాను , అటువంటిది యీ రోజు నా సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ నే ఆయన ఆవిష్కరించడం నేను చేసుకున్న అదృష్టం. గతంలో కూడా హీరో శ్రీకాంత్ గారు మా సినిమా నుండి క్యారెక్టర్లు చేస్తూ ఎంతగానో సహాయపడ్డారు” అన్నారు.

## ‘విశ్వం’ హైలీ ఎంటర్‌టైనింగ్ టీజర్

డైరెక్టర్ శ్రీను వైట్ల కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లను డీల్ చేయడంలో ఎక్స్ పర్ట్. ముఖ్యంగా కామెడీని హ్యాండిల్ చేయడంలో దిట్ట. మాచో హీరో గోపీచంద్ తో శ్రీను వైట్ల రూపొందిస్తున్న స్టైలిష్ యాక్షన్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ‘విశ్వం’. ప్రమోషన్స్‌ను కిక్ స్టార్ట్ చేస్తూ మేకర్స్ ఈ సినిమా టీజర్‌ను రిలీజ్ చేశారు. టీజర్ నరేష్ వాయిస్ ఓవర్‌తో ప్రారంభమైయింది. గోపీచంద్, కావ్యా థాపర్ పాత్రల పరిచయం, వారి క్యారెక్టర్స్ లో కామెడీ స్పార్క్ ఆకట్టుకున్నాయి. టీజర్ లో ప్రముఖ నటీనటులతో కామెడిక్ సీన్స్ హిలేరియస్‌గా వున్నాయి, టీజర్ చివరి భాగంలో యాక్షన్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ అదిరిపోయాయి. ఎంటర్‌టైన్‌మెంట్,యాక్షన్‌ని ఎఫెక్టివ్‌గా బ్యాలెన్స్ చేస్తూ హైలీ ఎంటర్‌టైనింగ్ టీజర్ ని ప్రజెంట్ చేశారు శ్రీను వైట్ల. డైలాగ్‌లు, కామెడీ, యాక్షన్ బ్లెండ్ మంచి కమర్షియల్ ఔటింగ్ ని ప్రామిస్ చేస్తున్నాయి. గోపీచంద్ అల్ట్రా-స్టైలిష్‌గా కనిపించారు. తన ఇంటెన్సిటీతో కామెడీని బ్లెండ్ చేసే పాత్రలో మెరిశారు. కావ్య థాపర్ తన గ్లామర్‌తో ఆకట్టుకోగా, నరేష్, వెన్నెల కిషోర్, మిగతా నటులు వినోదాన్ని అందించారు.



## ‘మార్టిన్’ నుంచి ‘అదంతేలే..’ సాంగ్ రిలీజ్

ధృవ సర్జా టైటిల్ పాత్రలో నటిస్తోన్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రం ‘మార్టిన్’. ఎ.పి.అర్జున్ దర్శకత్వంలో వాసవీ ఎంటర్‌ప్రైజెస్, ఉదయ్ కె.మెహతా ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై ఉదయ్ కె.మెహతా, సూరజ్ ఉదయ్ మెహతా ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్‌ను నిర్మిస్తున్నారు. రీసెంట్‌గా విడుదలైన మూవీ ట్రైలర్‌కు అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. ధృవ సర్జా నటన, భారీ యాక్షన్ సన్నివేశాలు, సినిమాటోగ్రఫీ, బ్యాగ్రౌండ్ స్కోర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. అక్టోబర్ 11న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ అవుతుంది. ఈ నేపథ్యంలో సోమవారం ఈ సినిమా నుంచి మేకర్స్ ఓ లవ్ మెలోడీ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. ‘అదంతేలే..’ అంటూ సాగే సదరు పాటను రామజోగయ్య శాస్త్రి రాశారు. మణిశర్మ పాటలకు స్వరాలందిస్తున్నారు. శ్రీకృష్ణ, శ్రుతికా సముద్రాల పాటను పాడారు. ఇమ్రాన్ సర్దారియా కొరియోగ్రఫీ అందించారు. ప్రముఖ నటుడు, దర్శకుడు అయిన యాక్షన్ కింగ్ అర్జున్ ఈ చిత్రానికి కథను అందించటం విశేషం. మెలోడీ బ్రహ్మ మణిశర్మ పాటలకు సంగీతాన్ని అందించిన ఈ చిత్రానికి మ్యూజిక్ సెన్సేషన్ రవి బస్రూర్ బ్యాగ్రౌండ్ స్కోర్‌ను అందిస్తున్నారు.



## అక్టోబర్ 4న ‘శ్వాగ్’



కింగ్ అఫ్ కంటెంట్ శ్రీవిష్ణు వైవిధ్యమైన పాత్రలతో అదరగొడుతున్నారు. ఎంటర్టైన్మెంట్ తో ఆకట్టుకునే సబ్జెక్ట్‌లను బ్యాలెన్స్ చేయడంలో పేరుపొందిన శ్రీ విష్ణు సూపర్ హిట్ ‘రాజ రాజ చోరా’ తర్వాత డైరెక్టర్ హసిత్ గోలీతో తన సెకెండ్ కొలాబరేషన్‌గా ‘శ్వాగ్’తో అలరించబోతున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.
తాజాగా, మేకర్స్ మూవీ రిలీజ్ డేట్ అప్‌డేట్‌తో వచ్చారు. దసరాకి దాదాపు 10 రోజుల ముందుగా అక్టోబర్ 4న ‘శ్వాగ్’ ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ అవుతుంది. పండుగ సెలవులు సినిమాకు ఫేవర్‌గా ఉండబోతున్నాయి. సినిమా విడుదలకు దాదాపు నెల రోజుల సమయం ఉంది. రెగ్యులర్ అప్‌డేట్‌లతో రావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ‘శ్వాగ్’ పాజిటివ్ రిపోర్ట్స్ తో దూసుకుపోతోంది. పోస్టర్లు, ఫస్ట్ సాంగ్ , రేజర్ వీడియో, టీజర్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. యూనిక్ కంటెంట్ ప్రేక్షకులని ఎట్రాక్ట్ చేస్తోంది.

## జెట్టి హీరో మానినేని కృష్ణ ఆధ్వర్యంలో వైభవంగా పవన్ కళ్యాణ్ బర్తడే వేడుకలు



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని, జెట్టి హీరో కృష్ణ మానినేని నిన్న పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను తన కార్యాలయంలో పవన్ కళ్యాణ్ అభిమానుల మధ్య వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ” తన మంచి తనంతో కోట్లాది ప్రజల ఆరాధ్యుడైనపవర్ స్టార్ పవన్ కళ్యాణ్, తన రాజకీయ బాటలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని డిప్యూటీ సీఎంగా ప్రజల ముందున్నారు. పవన్ కళ్యాణ్‌గారు ఎంచుకున్న బాట ఈరోజు నేషనల్ వైడ్‌గా ఎందరికో ఆదర్శంగా నిలిచింది. ఎన్ని పదవులు తనని అలంకరించిన, ప్రతిరోజు నిత్య విద్యార్థులా ఆయన కష్టపడుతున్న తీరు ప్రశంసనీయం. ఎంతో లగ్జరీ లైఫ్ ని సైతం వదులుకొని ప్రజల బాగోగుల కోసం ఆయన తాపత్రయపడుతున్న తీరు గురించి ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. అదే నన్ను ఎంతో ఇన్స్పైర్ చేసింది. ఆయన బాటలో మేము నడవాలి అనుకుంటున్నాం. ఆయన బాటలో పదిమందికి సాయం చేయాలని ఉద్దేశంతో త్వరలో నా ఫ్యూచర్ కార్యక్రమాలు వెల్లడిస్తాను అని అన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.